**నేటి కందం- నేటికి అందం**

తీరగు విజ్ఞాననిధిగ
పేరొందిన ఆంధ్ర విశ్వవిద్యాలయమున్
నూరవ వర్షమున బుధులు
నోరారా పొగడినారు నుతశత మిడుచున్ !!

(ఆంధ్ర విశ్వవిద్యాలయం నూరవ వార్షికోత్సవం సందర్భంగా ఉపరాష్ట్రపతి,గవర్నర్,ముఖ్యమంత్రి ఇంకా పలువురు ప్రముఖులు పాల్గొని విశ్వ విద్యాలయపు గొప్ప దనాన్ని విద్యార్థి లోకానికి తెలియజేశారు.)



-రాధశ్రీ
సెల్:9494481210

# నేటి నిజం

తెలుగు దినపత్రిక


website:www.netinijam.com    ఎడిటర్: బైస దేవదాస్ సెల్:9000065433    E-mail:netinijam93@gmail.com


జితోత్సవవేళ కారు
రై రైమని సాగుతుందా
మరమత్తులు జరిగి జనం
మనసుల్లోకేగుతుందా
గతితప్పి కుంటుతున్న
గుణపాఠం నేర్వలేదు
పాలనను దించేసిన
ప్రజల తీర్పు ఓర్వలేదు

చురక



-వేల్పుల నారాయణ
9440433475


హైదరాబాద్ బుధవారం 29-4-2026 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93 Postal No.HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-500 001. సంపుటి :32 సంచిక:202 పేజీలు:6 వెల: రూ.1/-


## ఫ్యూచర్ సిటీ నిర్మాణం అంత సులభం కాదు: సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, ఏప్రిల్ 28:ఫ్యూచర్ సిటీ భవిష్యత్ తరాలకు వరమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అందరి కృషితోనే ఫ్యూచర్ సిటీ నిర్మాణం జరుగుతోందని తెలిపారు. ఈ సిటీ నిర్మాణం అంత సులభం కాదన్నారు ముఖ్యమంత్రి. నూతనంగా ఏర్పాటు చేసే నగరంలో తమనూ కలపాలని స్థానిక గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారని వెల్లడించారు. ప్రజల్ని అభివృద్ధిలో భాగస్వాములు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రేవంత్ చెప్పుకొచ్చారు.

రంగారెడ్డి జిల్లా మీర్ఖాన్‌పేట్‌లో ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ శంకుస్థాపన చేశారు. అలాగే పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. మల్కాజ్‌గిరి కమిషనరేట్ భవనం, OCTOPUS అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్, కుత్బుల్లాపూర్ డీసీపీ కార్యాలయాలను ప్రారంభించారు. గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికీ సీఎం రేవంత్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో చాలా మంది నేతలు హైదరాబాద్ అభివృద్ధిని కొనసాగించారని చెప్పారు. ఇప్పుడు నాలుగో నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీ రూపుదిద్దుకుంటోందని పేర్కొన్నారు.

ఈ సిటీ నిర్మాణానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని.. ప్రపంచంతో పోటీపడేలా నిర్మిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. జూన్ 2వ తేదీ లోపు ఫ్యూచర్ సిటీ భవన నిర్మాణం జరుగుతుందన్నారు. గతంలో హైటెక్ సిటీ అంటే అవహేళన చేశారని.. ఏ నగరానికీ లేని ఔటర్ రింగ్ రోడ్డు హైదరాబాద్‌కు ఉందన్నారు. మూడు కొవిడ్ వ్యాక్సిన్లు తెలంగాణలోనే ఉత్పత్తి అయ్యాయని గుర్తు చేశారు. యుద్ధ విమాన సర్వీస్ సెంటర్లు హైదరాబాద్‌లో ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## తెలంగాణ కొత్త డీజీపీగా సీవీ ఆనంద్



హైదరాబాద్, ఏప్రిల్ 28:తెలంగాణ కొత్త డీజీపీగా సీవీ ఆనంద్ నియమి తులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. యూపీఎస్సీ ఎంపానెల్ సిఫార్సుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది. ప్రస్తుతం సీవీ ఆనంద్ హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. ఆయన డీజీపీగా ప్రమోషన్ పొందనున్నారు. ఈ బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఈ నియామకం అమల్లోకి వస్తుంది. తెలంగాణ ప్రస్తుత డీజీపీ కె. శివధర్ రెడ్డి ఏప్రిల్ 30వ తేదీన ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ పోలీస్ బాస్‌గా సీవీ ఆనంద్ నియమితులయ్యారు.

ఏప్రిల్ నెలాఖరులో ప్రస్తుత డీజీపీ శివధర్ రెడ్డి పదవి విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో కొత్త డీజీపీ ఎంపిక అనివార్యమైంది. అందుకు రాష్ట్రంలోని సీనియర్ ఐపీఎస్ అధికారుల పేర్ల జాబితాను ఇటీవల యూపీఎస్సీ.. రాష్ట్ర ప్రభుత్వం పంపింది. ఆ జాబితాలో 1991 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్‌తోపాటు 1994 బ్యాచ్‌కు చెందిన వినాయక్ ప్రభాకర్ ఆప్టే, సౌమ్యా మిశ్రా ఉన్నారు. వారిలో సీనియర్ అయిన సీవీ ఆనంద్‌ను రాష్ట్ర ప్రభుత్వం కొత్త డీజీపీగా ఎంపిక చేసింది.

## లొంగిపోయిన మావోయిస్టులకు తెలంగాణ పర్యాటక శాఖలో కొలువులు

హైదరాబాద్, ఏప్రిల్ 28: లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాసం కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన చర్యలు ముగింపు దశకు చేరుకున్నాయి. పర్యాటక శాఖలో గిరి దర్శక్ గైడ్ల పేరుతో వారికి ఉద్యోగాలు కల్పించింది. వారంతా భద్రాచలం, ములుగు జిల్లాల్లో విధులు నిర్వహించనున్నారు. అందుకోసం వారికి.. నెల రోజులపాటు తెలంగాణ స్పెషల్ ఇంటిలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ), పర్యాటక శాఖ సంయుక్తంగా శిక్షణ అందించాయి. ఈ శిక్షణ పూర్తి కావడంతో.. వారిని పర్యాటక శాఖలో కొలువుల్లోకి తీసుకున్నారు.

దేశవ్యాప్తంగా మావోయిస్టులు లొంగిపోయి.. జన జీవన స్రవంతిలో కలిసి దేశాభివృద్ధికి పాటుపడాలని కేంద్రం పిలుపునిచ్చింది. అందుకోసం'ఆపరేషన్ కగార్'ను తెరపైకి తీసుకు వచ్చింది. లొంగిపోయిన మావోయిస్టులకు నగదుతోపాటు పునరావాసం కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం.. లొంగిపోయిన వారికి గిరి దర్శక్ గైడ్లుగా పర్యాటక శాఖలో ఉద్యోగాలు కల్పించింది.

## తెలంగాణలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు: స్టీఫెన్ రవీంద్ర

హైదరాబాద్, ఏప్రిల్ 28: తెలంగాణలో పెట్రోల్, డీజిల్ సరఫరాలో ఎలాంటి కొరత లేదని పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర స్పష్టం చేశారు. రాష్ట్రంలో సుమారు 70 రోజులకు సరిపడా స్టాక్ అందుబాటులో ఉందని తెలిపారు.

మంగళవారం ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. భయంతో ప్రజలు అవసరం కంటే ఎక్కువగా పెట్రోల్, డీజిల్‌ను కొనుగోలు చేయడం వల్లే కొన్ని పెట్రోల్ బంకుల వద్ద తాత్కాలికంగా స్టాక్ అయిపోయినట్లు కనిపిస్తోందని ఆయన అన్నారు. పెట్రోల్ బంకులు 'నో స్టాక్' బోర్డులు పెట్టినప్పటికీ, రోజువారీ అమ్మకాల కంటే ఎక్కువగా అమ్మకాలు జరుగుతున్నట్లు మానిటరింగ్‌లో తెలుస్తోందని స్టీఫెన్ రవీంద్ర వివరించారు.

బెంగాల్ ఎన్నికల తర్వాత ధరలు పెరుగుతాయన్న భయంతో ప్రజలు అధిక మొత్తంలో ఇంధనం కొనుగోలు చేస్తున్నారని ఆయన చెప్పారు. గత వారం ఇండస్ట్రియల్ డీజిల్ ధరలు పెరగడంతో నష్టాలను తగ్గించుకోవడానికి వ్యాపారులు, వినియోగదారులు డీజిల్‌ను ఎక్కువగా కొనుగోలు చేస్తున్నట్లు గమనించామని ఆయన తెలిపారు. ఈ సమస్య ఈరోజు రాత్రి వరకు పూర్తిగా పరిష్కారం అవుతుందని హామీ ఇచ్చారు. ఏపీ సరిహద్దు జిల్లాల్లో పరిస్థితిని నిరంతరం మానిటరింగ్ చేస్తున్నామని పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర వెల్లడించారు.

## ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తే అందుకు తగ్గ పరిణామాలు ఎదుర్కోక తప్పదు : రాజ్‌నాథ్ సింగ్



న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:ఉగ్రవాదంపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించే దేశాలు అందుకు తగిన పరిణామాలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. కిర్గిస్థాన్ లో జరిగిన షాంఘై సహకార సంస్థ రక్షణ మంత్రుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గత ఏడాది జమ్ము కశ్మీర్ లోని పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడి గురించి రాజ్‌నాథ్ సింగ్ ప్రస్తావించారు.

పవాల్గామ్ ఉగ్రదాడి ఘటన యావత్ మానవాళిని కుదిపేసిందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఆ దాడి అనంతరం 'ఆపరేషన్ సింధూర్' చేపట్టి ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నా తప్పించుకోలేరని భారత్ నిరూపించిందని తెలిపారు. ఉగ్రవాదమే ప్రపంచానికి ప్రధాన ముప్పుగా మారిందని వ్యాఖ్యానించారు. తీవ్రవాదం, ఉగ్రవాదంతో పలు సమస్యలు ఎదుర్కొంటున్నామని చెప్పారు. ఈ సందర్భంగా పాకిస్థాన్ పేరు ప్రస్తావించకుండా ప్రభుత్వ మద్దతుతో జరిగే సీమాంతర ఉగ్రదాడులను అస్సలు విస్మరించకూడదని వ్యాఖ్యానించారు.

ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో ద్వంద్వ ప్రమాణాలకు తావులేదని అన్నారు. ఉగ్రవాదులకు సాయపడుతూ ఆశ్రయం కల్పించేవారిపై చర్యలు తీసుకోవడంలో ఎస్‌సీవో వెనకాడకూడదని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రస్తుతం కొనసాగుతున్న సంక్షోభం గురించి కూడా ఆయన మాట్లాడారు. గత కొన్నేళ్లుగా జరిగిన వరుస ఘర్షణల్లో అనేకమంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, భారీ ఆస్తి నష్టం కూడా వాటిల్లిందని చెప్పారు. ఉగ్రవాద బెదిరింపులకు వ్యతిరేకంగా చర్యలు తీసుకునేందుకు భారత్ సిద్ధంగా ఉందని ఆయన నొక్కి చెప్పారు. ఈ క్రమంలో ఉద్రిక్తతల పరిష్కారానికి దౌత్య మార్గాలను అనుసరించాలన్నారు.

## ట్రంప్ అవమానానికి గురయ్యారు: జర్మనీ ఛాన్సలర్

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 28:ఇరాన్‌పై యుద్ధం చేసిన అమెరికా దాన్ని ఆపేందుకు ఇబ్బందిపడుతోంది. ఆ దేశంతో జరుగుతున్న శాంతి చర్చల్లో ప్రగతి కనిపించడం లేదు. అయితే ఇరానీ నేతలు అమెరికాను అవమానించారని, ఆ దేశాధ్యక్షుడు ట్రంప్ ఆ యుద్ధానికి ముగింపు పలకలేపోతున్నారని జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడ్‌రిచ్ మెర్జ్ అన్నారు. పశ్చిమాసియా సంక్షోభం నుంచి తప్పించుకునేందుకు అమెరికాకు దారులు దొరకడం లేదని ఆయన విమర్శించారు. చాలా నైపుణ్యంతో ఇరాన్ తన చర్చలు కొనసాగిస్తున్నదని, ఓ రకంగా ఆ దేశం అసలు చర్చలు నిర్వహించడం లేదన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు.

శాంతి చర్చలు జరుగుతున్న ప్రక్రియ ఆధారంగా ఇరానీ నాయకత్వం అమెరికాను అవమానించినట్లు తెలుస్తోందన్నారు. రెవల్యూషనరీ గార్డ్స్ ఆ క్రియను చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. వెస్ట్రన్ జర్మనీలో జరిగిన ఓ కార్యక్రమంలో మెర్జ్ విద్యార్థులతో ఈ వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ వార్ వల్ల జర్మనీలో కూడా ఇంధన ధరలు పెరిగాయి. దీంతో అక్కడ మెర్జ్ సర్కారు తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నది. ఈ నేపథ్యంలో ఆయన అమెరికా వైఖరిని తప్పుపట్టాల్సి వస్తోంది.

## శబరిమల కేసులో కీలక మలుపు.. సుప్రీం కోర్టులో వాడీవేడిగా వాదనలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:శబరిమల అయ్యప్ప స్వామి దేవాలయంలో మహిళల ప్రవేశం, ఇతర మతపరమైన ఆచారాలపై దాఖలైన రివ్యూ పిటిషన్లపై సుప్రీంకోర్టులో వాదనలు అత్యంత ఆసక్తికరంగా సాగుతున్నాయి. జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని 9 మంది సభ్యుల భారీ రాజ్యాంగ ధర్మాసనం ఈ విచారణను చేపట్టింది. ఈ సందర్భంగా రాజ్యాంగ నైతికత, మతపరమైన విశ్వాసాల మధ్య జరుగుతున్న చర్చ దేశవ్యాప్తంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

విచారణ సందర్భంగా.. సుప్రీంకోర్టు ధర్మాసనం ఒక కీలకమైన అంశాన్ని స్పష్టం చేసింది. తాము కేవలం రాజ్యాంగపరమైన ప్రశ్నలపై మాత్రమే దృష్టి పెడుతున్నామని, వ్యక్తిగత ఆలయాల అంతర్గత ఆచారాల్లోకి వెళ్లదల్చుకోలేదని కోర్టు తెలిపింది. నిర్దిష్టమైన ఆలయ సంప్రదాయాల కంటే, మత స్వేచ్ఛకు సంబంధించిన ప్రాథమిక హక్కుల పరిధినే తాము సమీక్షిస్తున్నట్లు వెల్లడించింది. వాదనల సమయంలో ఒక మహిళా న్యాయవాది అస్సాంలోని కామాఖ్య ఆలయం ఉదాహరణను కోర్టు ముందు ఉంచారు. అక్కడ మహిళల రుతుస్రావాన్ని ఒక వేడుకగా జరుపుకొంటారని ఆమె వివరించారు. అదే సమయంలో, అక్కడ జరిగే జంతు బలులను ఆపాలని ఒక పిటిషనర్ కోరగా.. ధర్మాసనం అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఆ ప్రస్తావనను తోసిపుచ్చింది.

సీనియర్ అడ్వకేట్ శ్రీధర్ పోతరాజు ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. 'మతపరమైన విశ్వాసాలను పరీక్షించేటప్పుడు నాస్తికుల అభిప్రాయాలను కోర్టు పరిగణనలోకి తీసుకోకూడదు' అని ఆయన వాదించారు. మతపరమైన హక్కులు కేవలం భక్తుల కోణం నుంచే చూడాలని, ఆచారాల పట్ల నమ్మకం లేని వారి వాదనలకు ఇక్కడ తావు లేదని ఆయన కోర్టుకు విన్నవించారు. ఆధ్యాత్మిక స్వేచ్ఛ అనేది రాజ్యాంగంలోని ఆర్టికల్-21 (జీవించే హక్కు)లో అంతర్భాగమని శ్రీధర్ పోతరాజు వాదించారు. మతపమైన ఆచారాల్లో న్యాయస్థానాల జోక్యానికి ఖచ్చితమైన పరిమితులు ఉండాలని న్యాయవాదులు కోరారు. వ్యక్తిగత విశ్వాసాలకు, రాజ్యాంగ నైతికతకు మధ్య ఉన్న సమతుల్యతపై సుదీర్ఘ చర్చ కొనసాగుతోంది.

## ఇండియాకు రానున్న రష్యా ఎస్400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్.. రక్షణ రంగం బలోపేతం

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 28: రష్యాకు చెందిన ఎస్400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్ త్వరలో ఇండియాకు రానున్నాయి. ఇవి ఐదో దశ డిఫెన్స్ సిస్టమ్స్. ఇప్పటికే నాలుగోదశ ఎస్400 క్షిపణులు ఇండియాకు చేరాయి. వీటిని ఇండియా గతంలోనే ఉపయోగించింది కూడా. గత ఏడాది పాకిస్తాన్?పై ఇండియా ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ దాడి సమయంలో భారత వాయుసేన.. ఎస్400 డిఫెన్స్ సిస్టమ్స్ ను ఉపయోగించింది. ఇప్పుడు ఎస్400 ఐదో దశలో ఇండియాకు అందించేందుకు రష్యా సిద్ధమైంది. వచ్చే నవంబర్ నెలలోనే ఇవి ఇండియాకు రానున్నట్లు సమాచారం. వచ్చే నెల మధ్యలో నాలుగో ఎస్ 400 క్షిపణి విధ్వంసక వ్యవస్థలు ఇండియన్ పోర్టుకు చేరుకుంటాయని సంబంధిత అధికారులు వెల్లడించారు. ఇండియా?రష్యాల మధ్య ఉన్న సైనిక సహకారం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్షిపణులు 400 కిలోమీటర్ల రేంజ్ కలిగి



ఉన్నాయి. మరోవైపు కొత్తగా ఇంకో ఐదు ఎస్ 400 సిస్టమ్స్ కొనేందుకు కేంద్రం అంగీకరించింది. 400 కిలోమీటర్ల పరిధిలో భారత గగనతలంపైకి దూసుకొచ్చే క్షిపణుల్ని, విమానాల్ని ఇవి ధ్వంసం చేస్తాయి. ముఖ్యంగా పాకిస్తాన్ నుంచి సింధు నది ప్రాంతం నుంచి వచ్చే గగనతల దాడుల్ని ఇవి అడ్డుకుంటాయి. ఇప్పటికే భారత రక్షణ రంగ అధికారులు రష్యా సందర్శించి ఎస్400 సిస్టమ్స్ తనిఖీ చేశారు. కొత్తగా వచ్చే క్షిపణి విధ్వంసక వ్యవస్థను రాజస్థాన్‌లో ఏర్పాటు చేయబోతున్నారు. గతంలో ఆపరేషన్ సిందూర్ సమయంలో ఎస్ 400 క్షిపణి విధ్వంసక వ్యవస్థను ధ్వంసం చేసేందుకు పాకిస్తాన్ ప్రయత్నించింది.

## కార్యకర్తలు సైద్ధాంతిక అవగాహన కలిగి ఉండాలి : తమ్మినేని

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 28 : మార్క్సిస్టు కార్యకర్తలు సైద్ధాంతిక అవగాహన కలిగి ఉండాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్ వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవనంలో పాలేరు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కార్యకర్తలకు మంగళవారం స్టడీ సర్కిల్ నిర్వహించారు. ఈ స్టడీ సర్కిల్ ను సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రారంభించారు. స్టడీ సర్కిల్ కు ముఖ్య అతిథిగా హాజరైన తమ్మినేని ప్రసంగిస్తూ.. ప్రతి మార్క్సిస్టు కార్యకర్త దేశ, అంతర్జాతీయ రాజకీయాలను నిరంతరం అధ్యయనం చేయాలని ప్రతి విషయంపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మతోన్మాదులు అనేక రూపాలలో అబద్దాలు, దుష్ప్రచారాలు, మాయమటలతో కార్యకర్తలను మానసికంగా ఇబ్బంది పెట్టేందుకు ఎన్నో కుటిల ప్రయత్నాలు చేస్తుంటారని వాటన్నిటిని తిప్పి కొట్టాలంటే నిరంతర అధ్యయనం ముఖ్యమని తెలిపారు. సైద్ధాంతికంగా బలంగా ఉన్నప్పుడే ఎన్ని ఆటుపోట్లయినా ఎదుర్కోవచ్చని సూచించారు. ప్రతి ఒక్కరూ రాజకీయ చైతన్యం కలిగి ఉండాలని యువత, మహిళలు రాజకీయాల్లోకి రావాలని, నిత్యం రాజకీయాలను పరిశీలించాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. ఇరాన్ పట్ల అమెరికా, ఇజ్రాయెల్ వ్యవహరిస్తున్న తీరును వివరించారు. ఈ స్టడీ సర్కిల్లో సీపీఎం రాష్ట్ర నాయకురాలు బుగ్గవీటి సరళ, పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్, స్టడీ సర్కిల్ కన్వీనర్ షేక్ బషీరుద్దీన్, నాయకులు పాల్గొన్నారు.

## సోఫా తయారీ కేంద్రంలో భారీ అగ్ని ప్రమాదం

హైదరాబాద్, ఏప్రిల్ 28:నగరంలో వరుస అగ్ని ప్రామాదాలు కలకలం రేపుతున్నాయి. తాజాగా బహదూర్‌పురా పరిధిలోని కిషన్‌బాగ్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఓ సోఫా తయారీ కేంద్రంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. నిమిషాల వ్యవధిలోనే మంటలు విస్తరించడంతో ఆ ప్రాంతం దట్టమైన పొగతో నిండిపోయింది.గమనించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచరమిచ్చారు.

వెంటనే రంగంలోకి దిగిన అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. సోఫా తయారీ కేంద్రం చుట్టుపక్కల జనావాసాలు ఉండటంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. మంటలు పక్కన ఉన్న ఇళ్లకు వ్యాపించకుండా అగ్నిమాపక సిబ్బంది ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## మెదక్ జిల్లాలో సరిపడ పెట్రోల్, డీజిల్ నిల్వలు : ఆర్డీవో రమాదేవి




మెదక్, ఏప్రిల్ 28: జిల్లాలో సరిపడ పెట్రోల్ , డీజిల్ నిల్వలు ఉన్నాయని ఆర్డీవో రమాదేవి తెలిపారు. మంగళవారం పట్టణంలోని శ్రీనివాస పెట్రోల్ పంపును తహసీల్దార్ లక్ష్మణ్ బాబుతో పరిశీలించారు. ప్రస్తుతం పంపులో పెట్రోల్ నిల్వ 29,232 లీటర్లు , డీజిల్ నిల్వ : 26,667 లీటర్లు నిల్వ ఉన్నాయని వెల్లడించారు. వినియోగదారులు ఆందోళన చెందవద్దని సూచించారు. రాజ్‌పల్లిలోని పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. గన్ని సంచుల వివరాలు, తాగునీటి సౌకర్యం గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు 1200 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేశామని సిబ్బంది ఆమెకు వివరించారు. ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని సిబ్బందికి సూచించారు.

# భారతీయ నాట్యకళ వైవిధ్య భరతం

## (29 ఏప్రిల్ "అంతర్జాతీయ నాట్య దినోత్సవం" సందర్భంగా)

నాట్యం ఓ విశ్వ భాష. ప్రపంచ ప్రజలను ఏకం చేయగల శక్తివంతమైన సాంస్కృతిక సాధనం. నాట్యాన్ని మెచ్చని నరులుండరు. నాట్యం చేయడానికి వేదికను ఎక్కడం లేదా నాట్యాన్ని వీక్షించడానికి కళాభిమానిగా ప్రక్షకుల్లో ఉంటూ కళను ఆస్వదించడం తరుచుగా చేస్తున్నాం. ఒక మహాద్భుత అనుభూతిని, ప్రేరణను, అమితానందాన్ని అందిస్తున్నది నాట్య కళ. వివిధ ప్రాంతాల, దేశాల ప్రజలు వేరు వేరు నాట్య రూపాలను ప్రోత్సహిస్తున్నారు లేదా ప్రచారం చేస్తూ ప్రదర్శనలు ఇస్తున్నారు. నాట్య కళ ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఏట 29 ఏప్రిల్ రోజున విశ్వవ్యాప్తంగా "అంతర్జాతీయ నాట్య దినోత్సవం" లేదా "ఇంటర్నేషనల్ డాన్స్ డే"ను యునెస్కోతో కలిసి ఇంటర్నేషనల్ థియేటర్ ఇనిస్టిట్యూట్ సంయుక్తంగా 1982 నుంచి నిర్వహించడమ ఆనవాయితీగా మారింది. ప్రపంచ ప్రఖ్యాత నాట్య కళాకారులు జీన్స్ జార్జెస్ నవ్వేరీ జన్మదినం సందర్భంగా ఈ వేడుకలను నిర్వహిస్తున్నారు.

### నాట్యకళకు 9,000 ఏండ్ల చరిత్ర:

స్వయం ప్రకటనకు నిలువెత్తు నిదర్శనం నాట్యం మాత్రమే. దాదాపు 9,000 ఏండ్ల క్రితమే ప్రారంభమైన నృత్య కళ నేడు అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రజల వన్నులు పొందుతున్నది. సాంస్కృతిక సరిహద్దులు చెరుపుతూ విశ్వవ్యాప్తం కావడం, వైవిధ్యభరితమైన మానవాళిని ఒకే వేదికపైకి తీసుకురావడం, కళాభిమానులకు మానసిక ప్రశాంతతను చేకూర్చడం లాంటి పలు ప్రయోజనాలు కలిగిన నాట్యకళ ఆనందాలు పంచుతూ దేహం, మనసు, హృదయం, ఆత్మలకు ఆరోగ్యాన్ని ప్రసాదిస్తుంది. నాట్యం ద్వారా వ్యక్తిగత అభినయం, శరీర భాగాల సమన్వయం, భావోద్వేగాలను ఆకర్షణీయంగా వ్యక్తీకరించడం, మానసిక ఒత్తిడిని తగ్గించడం జరుగుతుంది.

### భారతంలో వైవిధ్యభరిత నాట్యకళ:

భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తున్న సువిశాల భారతంలో ఎన్నో శాస్త్రీయ, జానపద నాట్యాలు ప్రజాదరణను పొందాయి. భారత సంగీత అకాడమీ గుర్తించిన ఎనిమిది శాస్త్రీయ నృత్య కళల్లో భరతనాట్యం, కూచిపూడి, కథకులి, కథక్, ఒడిసి, మోహినీయాట్టం, మణిపురి, సత్రియాలు వస్తాయి. భారత దేశవ్యాప్తంగా 29 జానపద నాట్య కళారూపాలను గుర్తించినప్పటికీ రెండు తెలుగు రాష్ట్రాల్లో బహుళ ప్రచారం పొందిన జానపద నాట్యాల్లో విలాసిని, భామాకలాపం, వీర నాట్యం, డప్పు, తప్పెటగుళ్లు, లంబాడి, ధింసా, కోలాటం, పేరిణి, బుర్ర కథ, గుస్సాడి, చిందుల బాగోతం, బుట్ట బొమ్మలు, బోనాలు లాంటివి ఉన్నాయి.

డిజిటల్ యుగంలో నాట్య కళను సజీవంగా కొనసాగించడానికి ప్రభుత్వాలు, రాజకీయ వ్యవస్థలు, స్వచ్ఛంద సంస్థలు చొరవను చూపాలి. నాట్యకళను యువతలో ప్రోత్సహించాలి. నాట్య కళాకారులను తగు రీతిలో గుర్తించడం, చిన్నారులకు నాట్య శిక్షణ ఇప్పించడం, నాట్య కళాశాలలను ఏర్పాటు చేయడం, నాట్య శిక్షణ ఇచ్చే గురువులను ప్రోత్సహించడం, నాట్య కళ పట్ల సమాజంలో చిన్న చూపును రూపుమాపడం లాంటి చర్యలు సత్వరమే తీసుకొని మన నాట్యకళా వారసత్వ సంపదను రాబోయే తరానికి అందించే ప్రయత్నాలు జరగాలి.



-మధుపాళీ
9949700037

# ఆంధ్రప్రదేశ్ భారీ పెట్టుబడులు, ఆవిష్కరణల కేంద్రంగా ఎదుగుతోంది: ఉపరాష్ట్రపతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:విశాఖపట్నంలో ఈరోజు జరిగిన ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది వేడుకలకు ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ హాజరయ్యారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయ శతాబ్ది వేడుకల వంటి చారిత్రాత్మక సందర్భంలో భాగస్వామి కావడం తనకెంతో గర్వకారణమని ఉపరాష్ట్రపతి ఈ సందర్భంగా అన్నారు. చరిత్రను కేవలం చూడటమే కాకుండా, ఆ చరిత్రను మలచడంలో కూడా ఈ విశ్వవిద్యాలయం సహాయపడిందని, ఇది శతాబ్ద కాలంగా అత్యుత్తమ ప్రమాణాలను కొనసాగిస్తోందని ఆయన పేర్కొన్నారు. గడిచిన వంద ఏళ్లలో ఈ విశ్వవిద్యాలయం ఆలోచనల సమ్మేళనంగా పనిచేసిందని, ఈ విశ్వవిద్యాలయం తరతరాలుగా తీర్చిదిద్దిన విద్యార్థులెందరో దేశ నిర్మాణంలో గణనీయమైన కృషి చేశారని ఆయన అన్నారు.

ఈ విశ్వవిద్యాలయ మాజీ ఉపకులపతి, భారత అత్యంత విశిష్ట తాత్వికులు, రాజనీతిజ్ఞులలో ఒకరైన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వారసత్వాన్ని గౌరవంతో గుర్తుచేసుకుంటూ, విద్య మేధస్సును వ్యక్తిత్వాన్ని రెండింటినీ పెంపొందించే సాధనమన్న ఆయన దార్శనికతను ఉపరాష్ట్రపతి ప్రస్తావించారు. ఈ దార్శనికత నేటికీ ఎంతగానో ప్రాముఖ్యత కలిగి ఉందని ఆయన అన్నారు.

విశాఖపట్నంతో ప్రముఖుల అనుబంధాన్ని కూడా ఉపరాష్ట్రపతి ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ నగరంలోనే ప్రాథమిక విద్యను అభ్యసించిన నోబెల్ బహుమతి గ్రహీత సి.వి. రామన్, ఈ విశ్వవిద్యాలయం విశిష్ట పూర్వ విద్యార్థి, మాజీ ఉపరాష్ట్రపతి శ్రీ ఎం. వెంకయ్య నాయుడు వంటి వారిని ఆయన ప్రస్తావించారు. శాంతి స్వరూప్ భట్నాగర్ పురస్కారం, పద్మ విభూషణ్, పద్మశ్రీ, సాహిత్య అకాడమి గౌరవాలు పొందిన ఎంతో మంది ప్రముఖులను ఆంధ్ర విశ్వవిద్యాలయం తీర్చిదిద్దిందని ఆయన పేర్కొన్నారు.

గతంలో తన విశాఖ పర్యటనను, ముఖ్యంగా 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సును గుర్తుచేసుకుంటూ, ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ సాధించిన వేగవంతమైన పురోగతి పట్ల ఉపరాష్ట్రపతి సంతృప్తిని వ్యక్తం చేశారు. రాష్ట్రం తన అభివృద్ధి ప్రయాణాన్ని వేగవంతం చేసిందని, భారీ పెట్టుబడులను ఆకర్షిస్తూ, ఆవిష్కరణలు, అభివృద్ధికి కేంద్రంగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర సాంకేతిక పరిజ్ఞాన వ్యవస్థను ప్రోత్సహించడంలో ఐటి మంత్రి శ్రీ నారా లోకేష్ పోషిస్తున్న పాత్రను కూడా ఆయన అభినందించారు.

ఆంధ్రప్రదేశ్‌పై అంతర్జాతీయంగా పెరుగుతున్న విశ్వాసాన్ని ప్రముఖంగా పేర్కొంటూ, గూగుల్ వంటి ప్రముఖ సాంకేతిక సంస్థల ఆసక్తిని, పెట్టుబడులను ఉపరాష్ట్రపతి ప్రస్తావించారు. హైపర్‌స్కేల్ డేటా సెంటర్లు, ఐటి పెట్టుబడుల వంటి ప్రధాన ప్రాజెక్టులతో, ముఖ్యంగా డేటా సెంటర్లు, ఐటి, పర్యాటకం, ఎలక్ట్రానిక్స్, డిజిటల్ మౌలిక సదుపాయాల రంగాలలో విశాఖపట్నం ఒక కీలక వృద్ధి కేంద్రంగా ఎదుగుతోందని ఆయన పేర్కొన్నారు.

పార్లమెంటులో సంబంధిత బిల్లు ఆమోదం పొందిన తర్వాత, అమరావతిని రాష్ట్ర శాశ్వత రాజధానిగా ప్రకటించిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలను ఉపరాష్ట్రపతి అభినందించారు. ఆ బిల్లు ఆమోదం పొందే సమయంలో రాజ్యసభకు అధ్యక్షత వహించే అవకాశం తనకు లభించిందని, అప్పుడు ప్రజల ఆనందాన్ని, గర్వాన్ని తాను ప్రత్యక్షంగా చూశానని ఆయన గుర్తుచేసుకున్నారు. ఈ నిర్ణయం ప్రజల సామూహిక ఆకాంక్షలకు ప్రతిబింబమని, ఇది రాష్ట్ర పరిపాలనా భవిష్యత్తుకు స్పష్టత ను, స్థిరత్వాన్ని, దిశానిర్దేశాన్ని అందిస్తుందని ఆయన అభివర్ణించారు.

అభివృద్ధి చెందిన భారతదేశ సాధన లక్ష్యాన్ని గురించి ప్రస్తావిస్తూ, "వికసిత రాష్ట్రాల ద్వారానే వికసిత్ భారత్ సాధ్యమవుతుంది" అని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అన్న మాటలను ఉపరాష్ట్రపతి గుర్తుచేశారు. దార్శనిక నాయకత్వం, బలమైన పాలన, సమర్థవంతమైన అమలుతో ఆంధ్రప్రదేశ్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలలో ఒకటిగా ఆవిర్భవించిందని ఆయన పేర్కొన్నారు.

2025-26 ఆర్థిక సంవత్సరంలో దేశంలో ప్రతిపాదించిన పెట్టుబడులలో 25 శాతానికి పైగా వాటాతో, ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు అగ్రగామి గమ్యస్థానంగా మారిందని ఆయన పేర్కొన్నారు. నిర్ణీత సమయంలో అనుమతులు, పారదర్శకమైన పాలన, భూమి, విద్యుత్, అనుసంధానత, నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తిని సులభంగా పొందడానికి వీలు కల్పించే పటిష్టమైన సింగిల్-విండో వ్యవస్థ వంటి రాష్ట్రంలోని పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు.

విజయం సాధించడానికి సమయం పడుతుందని పేర్కొంటూ, 'క్రికెట్ దేవుడు'గా ఎంతో ప్రేమతో పిలుచుకునే సచిన్ టెండూల్కర్ కూడా తన సెంచరీల సెంచరీని (వంద సెంచరీలను) సాధించడానికి వేచి చూడాల్సి వచ్చిందని ఉపరాష్ట్రపతి చెప్పారు. విజయం సాధించడంలో ఓపిక ఎంతో అవసరమని ఆయన అన్నారు.

ఒత్తిడిని తట్టుకోవడం నేర్చుకోవాలని ఆయన తెలిపారు. వైఫల్యాలు విలువైన పాఠాలను నేర్పుతాయని, వాటివల్ల నిరుత్సాహపరచకూడదని, జీవితాన్ని ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో భాగంగా, మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు, ఒడిశా గవర్నర్ కె. హరిబాబు, జిఎంఆర్ గ్రూప్ వ్యవస్థాపకులు, ఛైర్మన్ గ్రంధి మల్లికార్జున రావు, భారత ప్రభుత్వ మాజీ కేంద్ర హోం కార్యదర్శి కె. పద్మనాభయ్య, సైయంట్ వ్యవస్థాపకులు, ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ బీవీఆర్ మోహన్ రెడ్డి, లారస్ ల్యాబ్స్ వ్యవస్థాపకులు, సిఇఓ సత్యనారాయణ చావ, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఢిల్లీ మాజీ డైరెక్టర్ వి. ఎన్. రాజు, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, కాన్పూర్ మాజీ ప్రొఫెసర్ ఎంఆర్ మాధవ్, ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా సిఇఓ విజయ్ జోషి, సినీ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్‌లకు ఉపరాష్ట్రపతి 'విశిష్ట పూర్వ విద్యార్థుల పురస్కారాలను' ప్రదానం చేశారు.

ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి స్మారక నాణెం, స్మారక స్టాంపు, కాఫీ టేబుల్ బుక్‌ను కూడా విడుదల చేశారు. ఉపరాష్ట్రపతి సమక్షంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం, అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ ఫ్లోరిడా, అమెరికాలోని ఆక్స్‌మిక్ ల్యాబ్స్ ఇంక్., ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటియోరాలజీ ల మధ్య మూడు అవగాహన ఒప్పందాలు కుదిరాయి. అనంతరం ఆంధ్ర విశ్వవిద్యాలయ చరిత్రను, దాని పరిణామక్రమాన్ని ప్రతిబింబించే ఫోటో ప్రదర్శనను ఆయన సందర్శించారు.

ఆంధ్రప్రదేశ్ గవర్నర్, ఆంధ్ర విశ్వవిద్యాలయం ఛాన్సలర్ శ్రీ అబ్దుల్ నజీర్, మాజీ ఉపరాష్ట్రపతి శ్రీ ఎం. వెంకయ్య నాయుడు, ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ కింజరాపు రామ్మోహన్ నాయుడు, దిగ్గజ క్రికెటర్ శ్రీ సచిన్ టెండూల్కర్, ఒడిశా గవర్నర్ డాక్టర్ హరిబాబు కంభంపాటి, కేంద్ర సహాయ మంత్రి శ్రీ భూపతిరాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర ఐటీ, హెచ్ఆర్‌డి శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి, ఉపకులపతి ప్రొఫెసర్ జీపీ రాజశేఖర్ లతో పాటు విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఉపరాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్ అంతకుముందు శ్రీకాకుళం జిల్లాలోని శ్రీ కూర్మనాథ స్వామి ఆలయాన్ని, అరసవల్లి శ్రీ సూర్య నారాయణ స్వామి ఆలయాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# సాధారణ స్థితికి పెట్రోల్, డీజిల్‌కు సరఫరా

**ప్రత్యేక కంట్రోల్ రూమ్ ద్వారా పెట్రోల్ డీజిల్ సరఫరా పర్యవేక్షణ..**
**వినియోగదారుల అవసరాలకు అందుబాటులో పెట్రోల్ డీజిల్..**
**జిల్లాలో ప్రతి రోజు 8 లక్షల డీజిల్ 6 లక్షల పెట్రోల్ సరఫరా.**
**జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ.**



విజయవాడ, ఏప్రిల్ 28: జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరా పూర్తిగా సాధారణ స్థితికి చేరుకుందని ప్రస్తుతం ఎటువంటి కొరత లేకుండా ఇంధనం సమృద్ధిగా అందుబాటులో ఉందని వినియోగదారులు ఎటువంటి అందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ తెలిపారు. జిల్లాలో పెట్రోల్ డీజిల్ సరఫరా పై కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ పర్యవేక్షణ నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు.

అనంతరం నిడమానూరులో హెచ్‌పిసిఎల్, బిపిసిఎల్, ఐఓసిఎల్ బంకులను ఎనికెపాడులోని హెచ్‌పిసిఎల్ బంకును రామవరప్పాడులోని ఐఓసిఎల్ బంకులలో పెట్రోల్ డీజిల్ నిల్వలు సరఫరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల వదంతుల కారణంగా పెట్రోల్ డీజిల్ కొరత ఏర్పాటుదుందనే అపోహలతో వినియోగదారులు బయాందోళనలకు గురై అవసరాలకు మించి డీజిల్ పెట్రోల్ కొనుగోళ్ళు చేయడంతో కొంత ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదురయ్యాయన్నారు.

డీజిల్ పెట్రోల్ సజావుగా వినియోగదారులకు అందజేసేలా చర్యలు తీసుకోవాలని ముఖ్య మంత్రి సూచనల మేరకు జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యల కారణంగా పెట్రోల్ డీజిల్ సరఫరా సాధారణ స్థితికి చేరుకోవడం జరిగిందన్నారు. ఇంధన సరఫరాపై నిరంతర పర్యవేక్షణ కోసం ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి జిల్లాలోని పెట్రోల్ బంక్‌ల వద్ద సరఫరా పరిస్థితిని క్రమం తప్పకుండా సమీక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పెట్రోల్, డీజిల్ సరఫరా కొనసాగుతున్నదని, ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు.

అపోహలు, అసత్య ప్రచారాలను నమ్మకుండా అవసరమైన మేరకు మాత్రమే ఇంధనం వినియోగించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ప్రతి రోజు సుమారు 8 లక్షల లీటర్ల డీజిల్, 6 లక్షల లీటర్ల పెట్రోల్ సరఫరా జరుగుతోందని కలెక్టర్ వెల్లడించారు. ఆయిల్ కంపెనీలతో సమన్వయం చేసుకుంటూ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రెవెన్యూ పోలీస్ వ్యవసాయ తదితర శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండి, ఎక్కడా ఇంధన కొరత ఏర్పడకుండా పటిష్ట చర్యలు తీసుకున్నారన్నారు.

ఈకారణంగా పెట్రోల్ బంకుల వద్ద క్యూ లైన్‌లలో వాహనాలు నిలబడాల్సిన అవసరం లేకుండా తక్షణమే ఆ ం ు ు ల పొందగలుగుతున్నారన్నారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ కంపెనీలలో పెట్రోల్ డీజిల్ అవసరాల మేరకు నిల్వలతో సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. బంకులలో ఆయిల్ అయిపోయిన రెండు గంటల లోపే ట్యాంకర్లతో ఆయిల్ సరఫరా చేసేలా మోనిటరింగ్ చేస్తున్నామన్నారు.

ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి, అవసరానికి తగినంత మాత్రమే ఇంధనం కొనుగోలు చేయాలని సూచించారు. జిల్లాలో ఇంధన సరఫరా పూర్తిగా నియంత్రణలో ఉందని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం, ఆయిల్ కంపెనీలు, జిల్లా యంత్రాంగం సమన్వయంతో సరఫరా వ్యవస్థను సమర్థంగా నిర్వహిస్తున్నామని చెప్పారు.

ఇంధన సరఫరాపై ఎలాంటి సమస్యలు ఎదురైనా సంబంధిత అధికారులకు తెలియజేయాలని, ఇందుకోసం కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని వినియోగదారులకు ఇబ్బంది తలెత్తిన వక్షంలో 91549 70454 నందు సంప్రదించవచ్చని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సూచించారు. ఆయిల్ బంకుల పర్యవేక్షణలో జిల్లా కలెక్టర్ వెంట విజయవాడ రూరల్ తహాశీల్థార్ బి. సుగుణ, రెవెన్యూ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వక్ఫ్, దేవాదాయ భూములను రక్షించాలి

**-జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

కర్నూలు,ఏప్రిల్ 28: దేవాదాయ భూములు ఆక్రమణలకు గురి కాకుండా రక్షించాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో వక్ఫ్, ఎండోమెంట్ భూముల పరిరక్షణ పై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వక్ఫ్, దేవాదాయ భూములలో అక్రమ కట్టడాలు లాంటివి జరగకుండా ఫెన్సింగ్ వేయించి, బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వక్ఫ్, దేవాదాయ భూముల సర్వే నెంబర్ ల వివరాలను జిల్లా రిజిస్ట్రార్‌కు, సబ్ రిజిస్ట్రార్లకు పంపించాలని తద్వారా వాటిని రిజిస్ట్రేషన్ చేసుకోకుండా నిషేధిత జాబితాలో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనుమతులు లేకుండా వక్ఫ్ భూమిలో నిర్మాణాలు ఏమైనా చేపడితే ముందుగా వారికి నోటీస్ లు ఇచ్చి తగిన చర్యలు తీసుకో వాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు.

అదే విధంగా అటువంటి నిర్మాణాలకు విద్యుత్ కనెక్షన్ కట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో ఉన్న వక్ఫ్ ఖాళీ స్థలాల్లో న్యాచురల్ ఫెన్సింగ్ వేయాలని, మొక్కలు నాటాలని కలెక్టర్ ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో వక్ఫ్, దేవాదాయ భూములపై దృష్టి సారించాలని కలెక్టర్ మునిసిపల్ కమిషనర్లను ఆదేశించారు.. భూములను రిజిస్ట్రేషన్ చేసే సమయంలో నియమ నిబంధనలు పాటించాలని కలెక్టర్ రిజిస్ట్రేషన్ శాఖ అధికారులను ఆదేశించారు.. భవన నిర్మాణాలకు అనుమతుల విషయంలోనూ నియమ నిబంధనలను పాటించాలని కలెక్టర్ మునిసిపల్ కమిషనర్ లను ఆదేశించారు..

దేవాదాయ శాఖకు సంబంధించి పెండింగ్ లో ఉన్న భూములను కూడా వెబ్ ల్యాండ్‌లో నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో సుమారు 22,000 ఎకరాలకు సంబంధించి రీకాన్సిలేషన్ ప్రక్రియ సాగుతోందన్నారు. ఇందులో ఇప్పటికే 12,000 ఎకరాల పని పూర్తయిందని, డబుల్ ఎంట్రీలు ఉన్న 3,500 ఎకరాలను తొలగించామని కలెక్టర్ పేర్కొన్నారు. పెండింగ్ లో ఉన్న వాటిని కూడా త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు.

సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్, మైనార్టీ సంక్షేమ అధికారి సబిహా పర్వీన్, ఆన్లైన్ ద్వారా ఆర్డీవోలు, మునిసిపల్ కమిషనర్ లు తదితరులు పాల్గొన్నారు..

# కూలీలకు న్యాయం చేయండి..

**-పీడీకి వినతిపత్రం**

నంద్యాల ఏప్రిల్ 28: జిల్లాలో చాలా గ్రామాలలో వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పనులు లేక ఆకలితో అనుమతిస్తున్నారని వారికి న్యాయం చేయాలని వ్యవసాయకార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పిడి సూర్యనారాయణకు వినతి పత్రాన్ని అందజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి అవ్వక కృద్దీన్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి సోమన్న సిపిఐ పట్టణ కార్యదర్శి భూమన శ్రీనివాసులు మాట్లాడారు. జిల్లాలోని ఆళ్లగడ్డ ఆత్మకూరు కొత్తపల్లి రుద్రవరం కొలిమిగుండ్ల మండలంలోని పలు గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పనులు అటకెక్కడంతో కూలీల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు.

చింతలాయపల్లి, మదనంతపురం, ఎన్.చెన్నంపల్లి, రాఘువరాజువల్లి గ్రామాల్లో సుమారు 400 మందికి పైగా కూలీలు పనులు లేక ఆకలితో అలమటిస్తున్నారన్నారు. వేసవి కాలం సగభాగం గడిచిన జిల్లాలోని చాలా మండలంలో ఉపాధి పనులు ప్రారంభించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు.గత రెండు నెలలుగా 'రేపు-మాపు' అంటూ అధికారులు కాలయాపన చేస్తున్నారే తప్ప, క్షేత్రస్థాయిలో పనులు మొదలుపెట్టిన దాఖలాలు లేవన్నారు.

మే నెల ముగిస్తే వర్షాలు ప్రారంభమై వ్యవసాయ పనులు మొదలవుతాయని, అప్పుడు ఉపాధి పనులు నిలిచిపోతాయని కూలీలు ఆవేదన చెందుతున్నట్లు పేర్కొన్నారు. చట్ట ప్రకారం ప్రతి కార్డుదారునికి 125 రోజుల పని దినాలు కల్పించాల్సి ఉండగా, అధికారుల ఉదాసీనత వల్ల కూలీల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకు పోతున్నాయని వారు విమర్శించారు. మహిళా కూలీలు ఇతర పనులు లేక ఇళ్ల వద్దనే ఖాళీగా ఉంటున్నారన్నారు.వారం రోజుల్లోగా పనులు ప్రారంభించని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.

# రీ-సర్వే ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి

**-రీ సర్వే కి ముందు ప్రతి రైతుకు ముందస్తు నోటీసులు తప్పనిసరి ఇవ్వాలి**

**-జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

కర్నూలు, ఏప్రిల్ 28: జిల్లాలో చేపట్టిన రీ-సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించడంతో పాటు ప్రతి రైతుకు ముందస్తు నోటీసులు తప్పనిసరిగా అందజేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి తెలిపారు. మంగళవారం ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామంలో జరుగుతున్న 5వ దశ రీ-సర్వే ప్రక్రియను జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ తో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.గ్రామంలో సుమారు 10,542 ఎకరాల విస్తీర్ణంలో జరుగుతున్న రీ-సర్వే పనులను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రీ-సర్వే ప్రక్రియలో పొలం సరిహద్దుల నిర్ధారణ, భూమి రికార్డుల సమీక్ష, రోవర్ సాంకేతిక విధానాల వినియోగం వంటి అంశాలను జాగ్రత్తగా అమలు చేయాలన్నారు.

ఎలాంటి పొరపాట్లు లేకుండా, సమయపాలన పాటిస్తూ రీ సర్వే పనులను పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రీ-సర్వేలో భాగంగా రైతులకు ముందస్తు సమాచారం అందించడం అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి రైతుకు వ్యక్తిగతంగా నోటీసులు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతుల సహకారం లేకుండా ఈ ప్రక్రియ విజయవంతం కాదని, కాబట్టి వారికి పూర్తి అవగాహన కల్పిస్తూ పారదర్శకంగా ముందుకు సాగాలని తెలిపారు.అదే విధంగా, వేసవి కాలం లో భూములను ఖాళీగా ఉంచకుండా పీఎండీఎన్ పద్ధతిలో వివిధ రకాల పంటలను సాగు చేయడం ద్వారా భూమి సారవంతం పెరుగుతుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. జిల్లాలో రీ-సర్వే ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయడం ద్వారా భూ సంబంధిత వివాదా లు తగ్గిపోవడంతో పాటు రైతుల హక్కులు మరింత బలపడతాయని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, జిల్లా సర్వే శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మురళీకృష్ణ, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# ప్రపంచంలో వాణిజ్య స్థాయి ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్‌ను నిర్వహించే రెండో దేశంగా భారత్: డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:ప్రపంచంలో వాణిజ్య స్థాయి ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్‌ను నిర్వహిస్తున్న రెండో దేశంగా భారత్ నిలుస్తుందని కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు. "స్మాల్ మాడ్యులర్ రియాక్టర్స్" అంశంపై ఇవాళ ఎంపీలు, ఎమ్మెల్యేలతో నిర్వహించిన వర్క్ షాప్‌లో ఆయన మాట్లాడారు. తమిళనాడులోని కల్పక్కంలో స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన 500 మెగావాట్ల ప్రోటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ (పీఎఫ్‌బీఆర్)ను రూపొందించడం ద్వారా రష్యా తర్వాత భారత్ ఓ కీలక ఘట్టాన్ని ఆవిష్కరించిందని చెప్పారు. ఈ క్రమంలో 2026 ఏప్రిల్ 6న ఇది తొలి 'క్రిటికాలిటీ'ని సాధించిందని ఈ సందర్భంగా వివరించారు.

ఇందిరా గాంధీ అణు పరిశోధన కేంద్రం (ఐజీసీఏఆర్) రూపకల్పన చేయగా, భావిని (ఃఊంఎఎఔఎ) సంస్థ ఈ రియాక్టరును నియమించింది. ఇది తాను వినియోగించుకునే దానికన్నా ఎక్కువ ఇంధనాన్ని ఉత్పత్తి చేస్తుంది. ఈ క్రమంలో యురేనియం-ప్లూటోనియం మిశ్రమ ఆక్సైడ్ ఇంధనాన్ని ఉపయోగించే మూడు దశల జాతీయ అణు విద్యుత్ కార్యక్రమం రెండో దశకు ఇది నాంది పలికింది. ఈ విజయంతో జాతీయ అణు వ్యూహం మూడో దశలో తన వద్దగల అపార థోరియం నిల్వలను వినియోగించుకునే దిశగా భారత్ అడుగులు వేస్తోంది. ఈ రియాక్టర్ పూర్తిస్థాయిలో పనిచేయడం మొదలైతే, వాణిజ్య స్థాయి ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్‌ను నిర్వహించే దేశాల్లో రష్యా తర్వాత భారత్ రెండో స్థానంలో నిలుస్తుందని ఆయన తెలిపారు.

శ్రీ తరుణ్ చుగ్ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో ఈ విజయం ప్రాధాన్యాన్ని డాక్టర్ శ్రీ జితేంద్ర సింగ్ వివరించారు. దీనిద్వారా భారత్ తన అణు వ్యూహం మూడో దశలో తన అపార థోరియం నిల్వల వినియోగం దిశగా ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు.

ప్రస్తుతం ప్రపంచంలో వాణిజ్య ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్లను (ఎఫ్‌బీఆర్) నిర్వహించే ఏకైక దేశం రష్యా మాత్రమే.

ఆ తర్వాత ఇటువంటి రియాక్టర్‌ను ప్రారంభించే ప్రక్రియలో ఉన్నత దశ చేరిన నేపథ్యంలో భారత్ తర్వాతి స్థానం పొందనుంది. చారిత్రకంగా అనేక దేశాలు... ముఖ్యంగా అమెరికా, యూకే, ఫ్రాన్స్, జపాన్, జర్మనీ, చైనా ఈ ప్రయోగాత్మక ఫాస్ట్ రియాక్టర్లను రూపొందించి, నిర్వహించినా అవి చాలావరకు మూతపడ్డాయి.

భారత్ చేపట్టిన మూడు దశల అణు కార్యక్రమంలో ఇటీవలి పరిణామాలను డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రస్తావించారు. ప్రోటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్‌ను విజయవంతంగా ఏర్పాటు చేయడమన్నది అణు కార్యక్రమ రెండో దశ వైపు కీలక మలుపుగా ఆయన అభివర్ణించారు. దీనిద్వారా అణు ఇంధనాన్ని మరింత సమర్థంగా వినియోగించుకునే వీలుంటుందని ఆయన చెప్పారు. అలాగే, భారత్ తన వద్దగల అపార థోరియం నిల్వలను భవిష్యత్తులో సద్వినియోగం చేసుకునే మార్గం సుగమం కాగలదని తెలిపారు.

ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ సాంకేతికతలో కేవలం కొన్ని దేశాలు మాత్రమే పురోగతి సాధించాయని, ఈ నేపథ్యంలో అధునాతన అణు సామర్థ్యం రీత్యా భారత్ నేడు అంతర్జాతీయ స్థాయిలో విశిష్ట స్థానంలో నిలిచిందని మంత్రి వివరించారు.

కాలుష్య రహిత ఇంధన మార్పిడి, దీర్ఘకాలిక సుస్థిరత లక్ష్యాలలో... ముఖ్యంగా 2047 నాటికి భారత్ 100 గిగావాట్ల అణు విద్యుత్ సామర్థ్య సాధనలో అణుశక్తి కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి వివరించారు.

ఆధునిక అవసరాలను ప్రముఖంగా ప్రస్తావిస్తూ- కృత్రిమ మేధ, డేటా మౌలిక సదుపాయాలు, అధునాతన తయారీ తదితర రంగాలు విశ్వసనీయ, నిరంతర కాలుష్య రహిత ఇంధన వనరులపై ఎక్కువగా ఆధారపడతాయని, ఇటువంటి రంగాలకు అణు విద్యుత్ అనివార్య అవసరమని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.

భారత అణుశక్తి సామర్థ్యం పెంపులో ప్రైవేట్ రంగానికి అధిక భాగస్వామ్యం దిశగా చిన్న మాడ్యులర్ రియాక్టర్ల (ఎస్ఎంఆర్) ఏర్పాటు, విధానపరమైన మద్దతు, శాంతి చట్టం వంటి కార్యక్రమాల ప్రాధాన్యాన్ని కూడా మంత్రి స్పష్టం చేశారు. మన దేశం ఇటీవల ప్రారంభించిన 'న్యూక్లియర్ మిషన్' కింద రూ.20,000 కోట్ల కేటాయింపుతో 2033 నాటికి ఐదు 'ఎస్ఎంఆర్'లను ఏర్పాటుకు యోచిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ముఖ్యంగా పరిశ్రమలలో, అధిక జనాభాగల ప్రాంతాల్లో, గ్రిడ్ కనెక్షన్ లేని మారుమూల ప్రదేశాల్లో సొంత విద్యుదుత్పత్తికి, థర్మల్ ప్లాంట్ల పునరుపయోగం తదితరాలకు 'ఎస్ఎంఆర్'లు ఉపయోగపడతాయన్నారు.

ప్రభుత్వ దార్శనికతను పునరుద్ఘాటిస్తూ- 2070 నాటికి నికరశూన్య ఉద్గార లక్ష్య సాధన దిశగా అణు, పునరుత్పాదక, ఇతర కాలుష్య రహిత ఇంధన వనరుల సమ్మేళనంతో సమతుల ఇంధన మిశ్రమాన్ని ఉపయోగించడం కీలకమని మంత్రి వివరించారు.

# మేడ్చల్‌లో ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



మేడ్చల్, ఏప్రిల్ 28: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడ్చల్‌లో ఐకేపీ (ఎఐఖ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం రోజు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులు పండించిన ప్రతి గింజకూ గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

రైతులు మధ్యవర్తులను నమ్మి మోసపోకుండా, నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారానే తమ పంటను విక్రయించుకోవాలని సూచించారు. దీనివల్ల రైతులకు ఆర్థికంగా మేలు జరుగుతుందని తెలిపారు. మేడ్చల్ ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిసర గ్రామాల రైతులకు ఈ కేంద్రం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని వారు తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సమయానికి సేకరణ పూర్తయ్యేలా చూడాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రైతులు కూడా తమ ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాల మేరకు శుభ్రపరచి కేంద్రానికి తీసుకురావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ మునిసిపల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రేగు రాజు కురుమ, తుంకి భిక్షపతి పాల్గొన్నారు. మేడ్చల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు నడికొప్పు నాగరాజు (చాపరాజు) ముదిరాజ్, కొడే మహేష్ కురుమ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గోమారం రమణా రెడ్డి, పిఏసిఎస్ మాజీ చైర్మన్ అంతిరెడ్డి, మాజీ డైరెక్టర్లు మెట్టు వెంకట్ రాంరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, నాయకులు నడికొప్పు రంజిత్ ముదిరాజ్, కాలేరు శ్రీకాంత్ వంజరి, వేముల రంజిత్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, ఐకేపీ సిబ్బంది రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కొనుగోలు కేంద్రం ప్రారంభం పట్ల స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# సాధారణ ఎన్నికలు, ఉప ఎన్నికలు 2026: పశ్చిమ బెంగాల్‌లో రూ.510 కోట్లకు పైబడి జప్తు చేసిన మొత్తం

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 28:భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) అస్సాం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ విధాన సభలకు సాధారణ ఎన్నికలు, ఉప ఎన్నికల షెడ్యూలును 2026 మార్చి నెల 15న ప్రకటించింది. ఆదర్శ ప్రవర్తన నియమావళి (ఎమ్‌సీసీ)ను ఖచ్చితంగా పాటించేటట్లు చూడాల్సిందిగా రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కమిషన్ ఆదేశాలిచ్చింది.

ఎన్నికలు జరిగే రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలతో పాటు వాటి సరిహద్దు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యనిర్వహణ అధికారులు (సీఈఓలు), డీజీపీలు, ఇతర సీనియర్ అధికారులతో, నేర నియంత్రణ సంస్థల ప్రధానాధికారులతో కమిషన్ అనేక సార్లు సమీక్షా సమావేశాలను నిర్వహించింది. ఎన్నికల సందర్భంగా హింస, బెదరింపులు, ప్రలోభాల వంటివి చోటుచేసుకోకుండా చూడాల్సిందని వారిని ఆదేశించింది.

ఈ దిశగా, మొత్తం 2,728 కన్నా ఎక్కువ ఆకస్మిక తనిఖీ బృందాలను (ఎఫ్ఎస్‌టీస్) రంగంలోకి దించారు. ఫిర్యాదులను 100 నిమిషాల లోపల పరిష్కరించాలన్నదే ఈ చర్య వెనుక ఉన్న ఉద్దేశం. దీనికి అదనంగా, వేర్వేరు స్థానాల్లో ఆకస్మిక నాకాలను ఏర్పాటు చేశారు. 3,142 స్టాటిక్ సర్వేలెన్స్ టీములను (ఎస్ఎస్‌టీస్) కూడా మోహరించారు. దొంగ సారా తయారీ, నిల్వ, పంపిణీకి వ్యతిరేకంగా ప్రత్యేక డ్రైవ్‌లను కూడా నిర్వహిస్తున్నారు.

ఎలక్షన్ సీజర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఈఎస్ఎమ్ఎస్)ను 2026 ఫిబ్రవరి 26 నాటి నుంచి అమల్లోకి తీసుకువచ్చినప్పటి నుంచి 2026 ఏప్రిల్ 27 వరకు సమాచారాన్ని కింద పేర్కొనడమైంది.

దీంతో పశ్చిమ బెంగాల్‌లో దొంగచాటు ప్రలోభాల్లో ఉపయోగిస్తున్న వస్తువుల మొత్తం జప్తు రూ.510 కోట్ల కన్న ఎక్కువగా నమోదయ్యాయి. ఇది 2021లోని జీఈఎల్ఏ కాలంలో రాష్ట్రంలో నమోదైన స్వాధీన రాశి రూ.339 కోట్ల కన్న ఎక్కువగా ఉంది.

# ఏపీలో కొత్త చరిత్ర ప్రారంభం

**దేశానికి గ్రోత్ ఇంజన్‌గా విశాఖ నగరం**
**ఎయిర్ టెల్, అదానీ, మిట్టల్ వంటి సంస్థలు రాక హర్షణీయం**
**ఇక ఏఐకి సరికొత్త చిరునామా ఆంధ్రప్రదేశ్**
**ఏపీ డిజిటల్ భవిష్యత్తుకు పునాది**
**తొలి దశలోనే 60 వేలకు పైగా ఉద్యోగాలు**
**గూగుల్ డేటా సెంటర్ భూమి పూజ కార్యక్రమంలో చంద్రబాబు**




అమరావతి, ఏప్రిల్ 28:గూగుల్ రాక విశాఖకే కాదు ఏపీకి గేమ్ చేంజర్ అవుతుందని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఇవాళ మరచిపోలేని రోజుగా చెప్పారు. చరిత్రకు శ్రీకారం చుట్టబోయే రోజుగా వర్ణించారు. కేంద్రప్రభుత్వం-గూగుల్ సంస్థకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. ఏపీ రాష్ట్ర భవిష్యత్తును మార్చివేయగల ప్రతిష్టాత్మక గూగుల్ డేటా సెంటర్‌కు మంగళవారం శంకుస్థాపన జరిగింది. విశాఖ జిల్లా తర్లువాడలో గూగుల్ ఏఐ డేటా సెంటర్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్, ఐటీ మంత్రి లోకేశ్, కేంద్రమంత్రులు రామ్మోహన్‌నాయుడు, శ్రీనివాసవర్మ భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో గూగుల్ క్లౌడ్ వైస్ ప్రెసిడెంట్ వికాస్ కోలీ, అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ ఎండీ కరణ్ అదానీ పాల్గొన్నారు. గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ 1997లో హైటెక్ సిటీతో ప్రారంభించామన్నారు. గూగుల్ ఐఏ డేటా సెంటర్.. ఏపీ టెక్నాలజీతోపాటు దేశానికి గ్రోత్ ఇంజన్‌గా మారుతుందన్నారు. టెక్నాలజీ హబ్‌కు భవిష్యత్తులో తర్లవాడ పేరు మార్మోగుతోందన్నారు. కొత్త ఆవిష్కరణలకు ఏపీ ఎప్పుడూ స్వాగతం పలుకుతోందన్నారు. దేశానికి ఏపీ అంతర్జాతీయ డేటా గేట్ వేగా నిలుస్తుందన్నారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుతో భారత్‌కు ఆంధ్రప్రదేశ్ అంతర్జాతీయ డేటా గేట్‌వేగా నిలుస్తుందని అన్నారు. డేటా సెంటర్ శంకుస్థాపన కార్యక్రమమే కాదని ఏపీ డిజిటల్ భవిష్యత్తుకు పునాదిగా అభివర్ణించారు. సెర్చ్ ఇంజిన్ గా మొదలైన గూగుల్, భారత్ గ్రోత్ ఇంజిన్ గా మారబోతోందన్నారు. ఓడరేవుల వంటి కీలక రంగాల్లో పని చేస్తున్న అదానీ గ్రూప్, ప్రజలను కమ్యూనికేషన్‌తో అనుసంధానం చేస్తున్న మరో సంస్థ ఎయిర్ టెల్ అని అన్నారు. విశాఖలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రముఖ సంస్థలు ముందుకు రావడం శుభపరిణామంగా చెప్పారు. 2028 సెప్టెంబర్ నాటికి గూగుల్ డేటా సెంటర్ పూర్తి కావాలని, ప్రభుత్వ అన్నివిధాలుగా సహకారం అందిస్తుందన్నారు.

విశాఖకు గూగుల్ రాక ఉత్తరాంధ్రకే గర్వకారణమని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటవుతోందని తెలిపారు. విశాఖను గూగుల్ ఎంపిక చేసుకోవడం ఏపీకి గర్వకారణమని వ్యాఖ్యానించారు. గూగుల్, ఎయిర్‌టెల్ రెండూ కీలక సంస్థలని వెల్లడించారు. సెప్టెంబర్ 2028 నాటికి గూగుల్ డేటా సెంటర్ పూర్తవుతుందని స్పష్టం చేశారు. అతి త్వరలో అన్నిరంగాల్లో ఏఐ సేవలు వస్తాయని వివరించారు. 60 రోజుల్లో అనకాపల్లి, విశాఖపట్నానికి గోదావరి నీళ్లు వస్తాయని చెప్పుకొచ్చారు.

గోదావరి పుష్కరాలకు ముందే పోలవరం ప్రారంభం

గోదావరి పుష్కరాలకు ముందే పోలవరం ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. విశాఖకు అద్భుతమైన కనెక్టివిటీ ఉందని తెలిపారు. 2028 చివరినాటికి ఆర్సెలార్ మిట్టల్ ప్లాంట్ తొలిదశ పూర్తి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఏఐ సిటీగా విశాఖ ఉంటుందని.. మరో రంగారెడ్డి జిల్లాగా అనకాపల్లి కాబోతుందని తెలిపారు. టెక్నాలజీలో దేశానికే గేట్‌వేగా ఆంధ్రప్రదేశ్ ఉందని వెల్లడించారు. పెట్టుబడిదారులే ఏపీకి భాగస్వాములని చెప్పారు. ఒప్పందాలే కాదని.. గ్రౌండింగ్ కూడా తమదే బాధ్యత అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దు..

నల్గొండ, ఏప్రిల్ 28: యువత గంజాయి డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు బానిస కావద్దని చెన్నూర్ ఏ ఎస్సై మజీద్ సూచించారు. పోలీసుల ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు మత్తుపదార్థాల వాడకాన్ని నిషేదించాలని అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎ సై మజీద్ మాట్లాడుతూ.. యువత ఎంచ్చుకున్న లక్ష్యాన్ని టార్గెట్ చేసుకొని ఫలితాలు సాధించి తమ ఉజ్వల భవిష్యత్‌ను నిర్మించుకోవాలని సూచించారు, చెడు అలవాట్లు విద్యార్థుల బంగారు భవిష్యత్ లేకుండా చేస్తాయని అన్నారు.

# పెట్రోల్ డీజిల్ సంక్షోభం..

**-కృతిమ కొరత సృష్టిస్తున్న కూటమి నేతలు**
**-బంకుల వద్ద నిరసన వ్యక్తం చేసిన**
**-వైసీపీ ఎమ్మెల్సీ నాయకులు..**



నంద్యాల ఏప్రిల్ 28: దేశంలో ఎక్కడా లేనివిధంగా కేవలం రాష్ట్రంలోనే పెట్రోల్ డీజిల్ సంక్షోభం మొదలైందని, ఇది కచ్చితంగా కూటమి నేతలు సృష్టిస్తున్న కృతిమ కొరత అని వైసిపి నేతలు ఆరోపిస్తున్నారు. పెట్రోల్ డీజిల్ కొరత లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మంగళవారం పెట్రోల్ బంక్ వద్ద మాజీ శాసనసభ్యులు కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నేతలు ఎమ్మెల్సీ ఇసాక్ బాష, వైసిపి నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలు మాట్లాడుతూ.. గత కొద్దిరోజులుగా రైతులకు కూడా డీజిల్ పెట్రోల్ దొరకని సమస్య మరింత తీవ్రమైంద న్నారు. కూటమి ప్రభుత్వంలో కనీసం చలనం కనిపించడం లేదని విమర్శించారు.

రాష్ట్రంలో 4510 పెట్రోల్ బంకులు ఉండగా 79 శాతం వాటిలో నో స్టాక్ బోర్డులు పెట్టారని తెలిపారు. పొరుగు రాష్ట్రమైన తమిళనాడు కర్ణాటక తెలంగాణలలో ఎక్కడా పెట్రోల్ డీజిల్కు కొరతలేదని, ఎటువంటి సరఫరాలో సంక్షోభం లేదని స్పష్టం చేశారు. పెట్రోల్ డీజిల్ కొరతపై వైఎస్ఆర్సిపి ఎంపీలు కేంద్ర మంత్రులను సంప్రదిస్తే సరఫరా లో ఎక్కడ లోటు లేదని పెట్రోల్ బంక్ లో నుంచి ఒక్క ఇండెంట్ కూడా పెండింగ్ లేకుండా సరఫరా చేస్తున్నామని చెప్పారని పేర్కొన్నారు.

అయితే ఇక్కడ పెట్రోల్ డీజిల్ కొరత ఎందుకు ఏర్పడిందని,అందుకు కారణం ఎవరు అన్నది కూటమి ప్రభుత్వ నేతలు చేర్చాల్సి ఉందన్నారు. పెట్రోల్ డీజిల్ కొరత వల్ల రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలగజేస్తుందని, ఈ సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగం సెక్రటరీ రత్నాబాబు చౌదరి, రాష్ట్ర మహిళ విభాగం సెక్రటరీ శశికల రెడ్డి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, అధికార ప్రతినిధి అనిల్అమృతరాజ్, మేధావుల సంఘం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షుడు కారురవి కుమార్, జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడుటివి రమణ, జిల్లా సెక్రటరీ లు దేవనగర్ భాషా, శివ నాగిరెడ్డి, జలీల్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల ముఠాల పట్ల కఠిన వైఖరి... ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదు

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 28:మాదక ద్రవ్యాల ముఠాల పట్ల మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న జీరో టాలరెన్స్ (ఉపేక్షించబోని) విధానానికి అనుగుణంగా... అంతర్జాతీయ డ్రగ్ స్మగ్లర్ మహ్మద్ సలీం డోలాను టర్కీ నుంచి భారత్‌కు తీసుకురావడంలో మాదకద్రవ్యాల నియంత్రణ మండలి (ఎన్ సీబీ) నేడు భారీ విజయాన్ని సాధించిందని కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా పేర్కొన్నారు.

సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా చేసిన పోస్టులో కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా ఈ విధంగా పేర్కొన్నారు. "మాదక ద్రవ్యాలను రవాణా చేసే ముఠాలపై ప్రభుత్వం కఠిన వైఖరి ప్రదర్శిస్తోంది. డ్రగ్స్ రవాణాలో అంతర్జాతీయ సూత్రధారిగా పేరుగాంచిన స్మగ్లర్ మహమ్మద్ సలీం డోలాను టర్కీ నుంచి తిరిగి తీసుకురావడంలో ఎన్‌సీబీ నేడు కీలక విజయం సాధించింది. మాదకద్రవ్యాల నేర ముఠాలను నిర్దాక్షిణ్యంగా అణచివేసే మోదీ ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా మన మాదకద్రవ్యాల నిరోధక సంస్థలు ప్రపంచవ్యాప్త ఏజెన్సీల పటిష్టమైన వ్యవస్థ సరిహద్దులు దాటి తమ పట్టును విస్తరించాయి. ఇప్పుడు డ్రగ్ మాఫియా నాయకులు ఎక్కడ దాక్కున్నా వారికి రక్షణ ఉండదు" అని స్పష్టం చేశారు.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో, కేంద్ర హోం మంత్రి శ్రీ అమిత్ షా మార్గదర్శకత్వంలో సలీం డోలాను విజయవంతంగా దేశానికి తిరిగి తీసుకురావడం... మాదకద్రవ్యాల నేరస్థులను, వ్యవస్థీకృత నేర ముఠాల సభ్యులందరినీ చట్టం ముందు నిలబెట్టాలనే ప్రభుత్వ దృఢ సంకల్పాన్ని ప్రతిబింబిస్తోంది. వీరిని పట్టుకోవడానికి ప్రపంచవ్యాప్తంగా నిరంతరంగా వేట కొనసాగుతుందని ఈ పరిణామం స్పష్టం చేస్తోంది.

'ఆపరేషన్ గ్లోబల్-హంట్'లో భాగంగా మాదకద్రవ్య నియంత్రణ మండలి అంతర్జాతీయ, భారతీయ గూఢచార సంస్థలతో సమన్వయం చేసి మాదకద్రవ్యాల రవాణాలో కీలక సూత్రధారిగా పేరొందిన మహ్మద్ సలీమ్ డోలాను టర్కీ నుంచి భారత్‌కు తీసుకువచ్చింది. ఈ ఉదయం ఢిల్లీలోని ఐజీఐ విమానాశ్రయానికి చేరుకున్న అతన్ని ఎన్సీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.

ముంబయికి చెందిన 59 ఏళ్ల సలీం డోలా భారత ప్రభుత్వ అభ్యర్థన మేరకు మార్చి 2024లో జారీ చేసిన ఇంటర్‌పోల్ రెడ్ నోటీసు కింద, దేశంలోని అనేక మాదకద్రవ్యాల అక్రమ రవాణా కేసుల్లో ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. గత కొన్నేళ్లుగా దేశ దర్యాప్తు సంస్థల నుంచి తప్పించుకు తిరుగుతున్న డోలా.. మధ్యప్రాచ్యం, ఆఫ్రికా, యూరప్ లోని పలు దేశాల్లో ఒక భారీ అంతర్జాతీయ డ్రగ్ ముఠాను ఏర్పాటు చేశాడు. గత రెండు దశాబ్దాలుగా అతని నేర చరిత్రలో మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల్లో భారీ ఎత్తున హెరాయిన్, చరాస్, మెఫెడ్రోన్, మాండ్రాక్స్, మెథాంఫెటమైన్ వంటి మాదకద్రవ్యాలను పట్టుకున్న కేసుల్లో ఇతనికి నేరుగా సంబంధం ఉంది. దేశంలోని స్థానిక పంపిణీ వ్యవస్థలకు భారీ మొత్తంలో డ్రగ్స్‌ను సరఫరా చేసే వ్యక్తిగా డోలా పాత్ర నిరంతరం బయటపడుతూనే ఉంది. ఇతనిపై గుజరాత్ ఏటీఎస్, ముంబై పోలీసులు కూడా కేసులు నమోదు చేశారు. అంతకుముందు, అతని కుమారుడు తాహిల్ సలీమ్ డోలా, ఇతర సహచరులను 2025లో యూఏఈ నుంచి బహిష్కరించిన, అప్పగించిన అనంతరం ముంబై పోలీసులు అరెస్టు చేశారు.

# దేశ ప్రజల సంక్షేమార్థం గంగాసాగర్ కపిల ముని ఆశ్రమంలో శ్రీ అమిత్ షా అర్చన

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 28:దేశం కోసం ప్రాణాలను అర్పించడానికైనా వెనుకంజ వేయని అమర వీరులకు కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా పశ్చిమ బెంగాల్‌లోని గంగా సాగర్ వద్ద నివాళులు అర్పించి, పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. కపిల ముని ఆశ్రమంలో మహర్షి కపిలుడిని మంత్రి అర్చించారు. సామాజిక మాధ్యమం 'ఎక్స్' లో శ్రీ అమిత్ షా అనేక సందేశాలను పొందుపరుస్తూ, ఇలా పేర్కొన్నారు:"తీర్థయాత్రలకు పలుమార్లు వెళ్లవచ్చు.. కానీ, గంగాసాగర్‌ను ఒక్కసారయినా దర్శించు కొనితీ రాలి! సముద్రంలో గంగ సంగమ స్థానం 'గంగా సాగర్'లో పూజా కార్యక్రమంలో పాల్గొనే భాగ్యం నాకు దక్కింది. ప్రాణదాత గంగా మాత పవిత్ర తీర్థయాత్రా స్థలమైన ఈ చోట నా మనసు ఎంతో శాంతి తో, ఆధ్యాత్మిక పారవశ్యం తో నిండిపోయింది. గంగా నదీమతల్లి దేశ ప్రజలందరికి తన ఆశీస్సులను కురి పిస్తూ ఉండు గాక."మన అమరవీరులకు శ్రీ అమిత్ షా శ్రద్ధాంజలి ఘటిస్తూ, " ఈ రోజు.. గంగాసాగర్‌లో.. దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మన అమరవీరులకు నివాళులు అర్పించి, వారిని స్మరించు కొంటూ పూజలో పాల్గొని వారి పట్ల నేను గౌరవ ప్రపత్తుల్ని చాటుకున్నాను. ఊహించలేని సవాళ్లు, అడుగడుగునా అవరోధా లు ఎదురవుతున్నా దేశ రక్షణే పరమ కర్తవ్యంగా ఎంచి, దేశం కోసం ప్రాణాలు సైతం అర్పించ డానికి వెనుకంజ వేయని మన సాహసిక భద్రతాదళ సిబ్బంది పరాక్రమం, భారత్‌లో అందరికీ గర్వకారణం" అని పేర్కొన్నారు.

ప్రజలు బాగుండాలని శ్రీ అమిత్ షా ప్రార్థిస్తూ, "గంగాసాగర్‌లోని కపిల ముని ఆశ్రమంలో మహర్షి కపిలుని అర్చించాను. దేశ ప్రజలంతా చల్లగా ఉండాలని ప్రార్థించాను. కపిల రుషి జీవనం, ఆయన తత్వదర్శనం జ్ఞానానికి, త్యాగాని కి, తపస్సు కి ప్రతీక.. పౌరులం దరికీ స్ఫూర్తిదాయకం" అని పేర్కొన్నారు. కేంద్ర హోం మంత్రి శ్రీ అమిత్ షా "గంగోత్రిలో జన్మస్థలం మొదలు పవిత్ర త్రివేణీ సంగమ స్థానం వరకూ.. గంగా నదీ మతల్లి ప్రవహించే మార్గమంతటా.. సముద్రంలో విలీనమయ్యే దాకా కూడా లక్షలాది భక్తగణం హృదయాల్లో కొలువై ఉంది" అని పేర్కొన్నారు.



# ముందస్తు ప్రణాళిక లేకనే రైతులకు కష్టాలు

## – మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నల్గొండ, ఏప్రిల్ 28: ధాన్యం కొనుగోళ్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళిక లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ధాన్యం కొనుగోళ్లు చేయాలనే సంకల్పం, చిత్తశుద్ధి ప్రభుత్వానికి లేదన్నారు. కేంద్రాల్లో దళారి వ్యవస్థతో రైతుల రక్తాన్ని తాగుతున్నారని, లారీలను కూడా రైతులే ఏర్పాటు చేసుకోవాలని అధికారులు నిర్వాహకులు చెప్పడం సిగ్గుచేటన్నారు. కాంటా వేసిన రైతుల ధాన్యం బస్తాలను లారీల



కొరత సాకుతో మిల్లులకు తరలించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన సానుభూతిపరులు, నాయకులు, కార్యకర్తల ధాన్యాన్ని కొనుగోళ్లు చేయకుండా అధికారులు, నిర్వాహకులు వేదిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎలాంటి ఆంక్షలు లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తరాల బలరాములు, సర్పంచ్ బెల్లి సుధాకర్, పార్టీ నాయకులు వడ్డె సైదిరెడ్డి, గోలి శివ పాల్గొన్నారు.

ఆరోపించారు. మంగళవారం కట్టంగూర్ మండలంలోని అయిటిపాములలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా సమస్యలను రైతులను అడిగి తెలుసుకుని మాట్లాడుతూ రైతు సంఘాల పేరిట సొసైటీలు ఏర్పాటు చేసిన రైతులను నిలువు దోపిడి చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్రాల్లో రైతులు ధాన్యాన్ని పోసి నెల రోజులు దాటినా కాంటాలు వేయడం లేదని, ప్రభుత్వ, మిల్లర్లు మధ్య సయన్వయం లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అన్నదాతల ఊసురు తప్పక తాకుతుందన్నారు. ధాన్యం అమ్ముకునేందుకు రైతులు రూ.5 వేల నుండి 10 వేల వరకు నిర్వాహకులకు లంచాలు ఇచ్చుకునే పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ఇద్దరు మంత్రులున్నా ధాన్యం కొనుగోళ్లపై నోరుమెదపకపోవడం అంతర్యం ఏమిటోనని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ నాయకత్వంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంలో పని చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేసిందని తెలిపారు.

# యుద్ధంతో ప్రపంచానికి ముప్పు : బీవీ రాఘవులు




నల్లగొండ, ఏప్రిల్ 28 : యుద్ధంతో ప్రపంచ మానవాళికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ముప్పు ఉందని సిపిఐ(ఎం )పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు అన్నారు మంగళవారం నల్లగొండ నగరంలోని స్టే ఇన్ హోటల్ లో ఇరాన్ పై ఇజ్రాయిల్, అమెరికా యుద్ధం ప్రపంచ శాంతికి విఘాతం అనే అంశంపై టీఎస్ యూటీఎఫ్, సీఐటీయూ, పీపుల్స్ ప్రోగ్రెస్ ఫోరం నల్లగొండ ఆధ్వర్యంలో పీపుల్స్ పోగ్రెస్ ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సైదులు అధ్యక్షతన నిర్వహించారు. సెమినార్ ను రాఘవులు ప్రారంభించి మాట్లాడారు. ఇజ్రాయిల్, అమెరికా ఇరాన్ పై ఆక్రమిత యుద్ధం మొదలుపెట్టి 61 రోజులు పూర్తి అయ్యాయని తెలిపారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రపంచ రౌడీలాగా వ్యవహరిస్తూ ప్రపంచ దేశాలపై ఆధిపత్య పెత్తనం సాగించాలని ఆకాంక్షతో వెనిజులా అధ్యక్షుడిని అరెస్టు చేసి నిర్బంధించారన్నారు. ఇరాన్, వెనిజులా దేశాలలో ఉన్న చమరు నిల్వలను ఆధీనంలోకి తెచ్చుకోవాలని ఆరాటంతో యుద్ధం ప్రారంభించారన్నారు. ట్రంపు చేస్తున్న యుద్ధాన్ని అమెరికా ప్రజలతో పాటు ప్రపంచం మొత్తం వ్యతిరేకిస్తుందని చెప్పారు.

మోదీ విశ్వగురు కాదు.. విశ్వ బానిస

భారతదేశ ప్రధాని మోదీ ఆర్ఎస్ఎస్ భావజాలంతో మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ అమెరికా చెప్పుచేతల్లో కీలుబొమ్మలాగా వ్యవహరిస్తూ ట్రంప్ ఆదేశాలను పాటిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గత మూడు వేల సంవత్సరాల నుండి స్నేహ సబంధాలు ఉన్న ఇరాన్ తో పరస్పర వ్యాపార ఒప్పందాలను విరమించుకోవాలని, ట్రంప్ సూచించిన దగ్గర వ్యాపారం కొనసాగించాలని చెప్పడంతో విశ్వ గురువుగా చెప్పుకునే మోదీ విశ్వ బానిసగా మారిపోయారని అభివర్ణించారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా గ్యాస్ పెట్రోల్ డీజిల్ కొరత ఏర్పడిందని, రాబోయే కాలంలో ఎరువుల కొరత ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

యుద్ధ విమోచన కోసం ఆలోచించాలి : జూలకంటి రంగారెడ్డి

ప్రపంచ రౌడీలాగా వ్యవహరిస్తున్న ట్రంప్ విధానాలతో ఆర్థిక పరిస్థితులు తారుమారు అవుతున్నాయని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. యుద్ధాల వల్ల ప్రపంచ వ్యాప్తంగా నష్టం జరుగుతుందని మొదటి, రెండవ ప్రపంచ యుద్ధ ప్రభావం నేటికీ ఉందని దానికి ప్రత్యక్ష సాక్ష్యంగా హిరోషిమా, నాగసాకి పట్టణాలు ఉన్నాయన్న విషయాన్ని మర్చిపోవద్దన్నారు. ప్రతి ఒక్కరూ యద్ధ విమోచన కోసం ఆలోచన చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రస్తుతం యుద్ధాలు కాదు కావాల్సింది శాంతి అన్నారు. శాంతి కోరుకున్న ప్రతిచోట ప్రశాంతంగా జీవనం సాగుతుందన్నారు. యుద్ధం అంటే మనుషులను చంపడం, ఆస్తుల్ని ధ్వంసం చేయడమే కదా అని పేర్కొన్నారు.

ఈ సెమినార్ లో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, ఆవాజ్ జిల్లా కార్యదర్శి సయ్యద్ హషం, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎండీ.సలీం, ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి, రాష్ట్ర రైతు మహిళా కన్వీనర్ కందాల ప్రమీల, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పెరమళ్ళ వెంకటేశం, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాల్లం మహేష్, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ సమితి కన్వీనర్ రాములు. టిఆర్టిఎఫ్ జిల్లా కార్యదర్శి తరాల పరమేష్, దండంపల్లి సత్తయ్య, లక్కపాక రాజు, అవుట రవీందర్, పెంజర్ల సైదులు, పుచ్చకాయల నర్సిరెడ్డి, తుమ్మల పద్మ, ఖమ్మంపాటి శంకర్ పాల్గొన్నారు.

# సాగులో మెళకువలు పాటిస్తే అధిక దిగుబడులు

నల్గొండ, ఏప్రిల్ 28: రైతులు పంటల సాగులో మెళకువలు సాధిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్తలు అన్నారు. మంగళవారం మునుగోడు రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వ్యవసాయ శాస్త్రవేత్తలు మాట్లాడుతూ.. వచ్చే వానకాలంలో పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, యాజమాన్య పద్ధతులు, నాణ్యమైన విత్తనాల ఎంపిక, పంటల్లో వచ్చే చీడపీడల నివారణ, సమస్యాత్మక నేలల యాజమాన్య పద్ధతులను వివరించారు. అలాగే అధిక సాంద్రత పత్తి, వాటి లాభాలు, యాజమాన్య పద్ధతులు, పంట మార్పిడి, పురుగు మందుల పిచికారి విధానం గురించి వివరించారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ రామకృష్ణ బాబు, సాయి ప్రియ, ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

# న్యూజిలాండ్ ద్వైపాక్షిక ఒప్పందంలో 95 శాతాన్నికవర్ చేస్తూ 70 శాతం వస్తువులకు మార్కెట్ అవకాశాలను అందించిన భారత్

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 28: న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఇండియా-న్యూజిలాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఐఎన్-ఎన్‌జడ్ ఎఫ్‌టీఏ)పై భారత్, న్యూజిలాండ్ దేశాలు సంతకాలు చేశాయి. భారత దేశ అంతర్జాతీయ ఆర్థిక భాగస్వామ్యాలను బలోపేతం చేసే దిశగా ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో ఈ ఒప్పందం కుదిరింది. భారత వాణిజ్యం, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయెల్, న్యూజిలాండ్ వాణిజ్యం, పెట్టుబడుల మంత్రి శ్రీ టాడ్ మెక్‌క్లే ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు.

ఈ కార్యక్రమంలో రెండు దేశాలకు చెందిన వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. న్యూజిలాండ్ వాణిజ్యం, పెట్టుబడుల మంత్రి టాడ్ మెక్‌క్లే నాయకత్వంలో వివిధ పార్టీలకు చెందిన పార్లమెంట్ సభ్యులు, 30కి పైగా వ్యాపార సంస్థలకు చెందిన ప్రతినిధుల బృందం ఈ కార్యక్రమానికి హాజరైంది.

ద్వైపాక్షిక సంబంధాల్లో నూతన అధ్యాయ ప్రారంభాన్ని భారత్-న్యూజిలాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంతకాలు చేయడం సూచిస్తుందని శ్రీ మెక్‌క్లే అన్నారు. ఇది ఉమ్మడి లక్ష్యం, బలమైన సంబంధాలు, పరస్పర ప్రయోజనం కలిగించే వృద్ధి పట్ల చిత్తశుద్ధిని ప్రతిబింబిస్తుందని చెప్పారు.

భారత్-న్యూజిలాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదరడాన్ని చరిత్రాత్మక సందర్భంగా న్యూజిలాండ్ ప్రధాని శ్రీ క్రిస్టోఫర్ లక్సన్ తన సందేశంలో వర్ణించారు. ఈ ఒప్పందం రెండు దేశాలకు వాణిజ్యం, పెట్టుబడులు, ఆవిష్కరణలకు ప్రధాన అవకాశాలను అందిస్తుందని తెలిపారు. ఇది మార్కెట్ అవకాశాలను విస్తరిస్తుందనీ, ఎగుమతుల వృద్ధికి తోడ్పడుతుందనీ అన్నారు. వ్యవసాయం లాంటి రంగాల్లో సహకారాన్ని సాధ్యం చేస్తుందని చెప్పారు. అదే సమయంలో స్థిరమైన, నియమాల ఆధారిత వాణిజ్యం, బలమైన ప్రజా సంబంధాల పట్ల ఉమ్మడి నిబద్ధతను బలోపేతం చేస్తుందని తెలియజేశారు.

'తరానికోసారి లభించే అరుదైన' అవకాశంగా ఈ ఒప్పందాన్ని శ్రీ మెక్‌క్లే వర్ణించారు. ఇది ఎగుమతిదారులకు కొత్త అవకాశాలను అందిస్తుందనీ, ఉద్యోగాలను కల్పిస్తుందనీ, గణనీయమైన ఆర్థిక సామర్థ్యాన్ని వెలికితీస్తుందనీ వివరించారు. ఈ ఒప్పందం ఇప్పటికే కొనసాగుతున్న వ్యాపార సంబంధాలను బలోపేతం చేయడమే కాకుండా... రెండు దేశాల మధ్య కొత్త భాగస్వామ్యాల ఏర్పాటును వేగవంతం చేస్తుందనీ, సమగ్ర ఆర్థిక సంబంధాలను మెరుగుపరుస్తుందని భావిస్తున్నారు.

న్యూజిలాండ్ నుంచి బలమైన భాగస్వామ్యాన్ని స్పష్టం చేస్తూ.. 40 మందికి పైగా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని వెల్లడించారు. వారిలో ఎగుమతిదారులు, ఈ రంగంలో ప్రముఖులు, వ్యాపారవేత్తలు ఉన్నారని, ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వారు భారత్ వచ్చారని ఆయన తెలియజేశారు. ఇది ఈ ఒప్పందానికున్న ప్రాముఖ్యాన్ని తెలియజేస్తుందన్నారు.

మార్కెట్ విస్తృతిని పెంపొందించడం, అవరోధాలను తగ్గించడం, స్పష్టమైన, ఊహించదగిన నియమాలను ఏర్పాటు చేయడం ద్వారా ఈ ఒప్పందం వాణిజ్యాన్ని, పెట్టుబడులను సులభతరం చేస్తుందని అంచనా వేస్తున్నారు. ఇది చిన్న, మధ్య తరహా సంస్థలతో సహా అన్ని రకాల పరిమాణాల్లోని వ్యాపారాలకు తోడ్పాటునిస్తుంది. విస్తృత వాణిజ్య ప్రయోజనాలను అందిస్తుంది.

ద్వైపాక్షిక భాగస్వామ్యంలో ప్రజా సంబంధాలు కీలకమైనవని మంత్రి స్పష్టం చేశారు. న్యూజిలాండ్ జనాభాలో సుమారు 6 శాతం మంది భారతీయ మూలాలను కలిగి ఉన్నారని చెప్పారు. వ్యాపారం, విద్య, సైన్స్, సంస్కృతి, క్రీడలు, ప్రజా జీవితం తదితర రంగాల్లో భారతీయ సంతతికి చెందినవారు విశేష సేవలు అందిస్తున్నారని తెలియజేశారు.

ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తున్న మొదటి ప్రపంచ యుద్ధం నాటి ఉమ్మడి సైనిక చరిత్ర, క్రికెట్ ప్రధానంగా కొనసాగుతున్న క్రీడా సంబంధాలతో సహా రెండు దేశాల మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న చారిత్రక, సాంస్కృతిక సంబంధాల గురించి ఆయన వివరించారు.

మారుతున్న అంతర్జాతీయ, ప్రాంతీయ పరిణామాల నేపథ్యంలో, విశ్వసనీయ భాగస్వామ్యాలకు ప్రాధాన్యం పెరుగుతున్న సమయంలో ఈ ఒప్పందం కుదిరింది. ప్రాంతీయ స్థిరత్వాన్ని, ఆర్థిక స్థిరత్వాన్ని, ఉమ్మడి సంక్షేమాన్ని పెంపొందించడంలో కీలకమైన భాగస్వామిగా భారత్‌ను న్యూజిలాండ్ భావిస్తోంది..

భారత్ సాధిస్తున్న వేగవంతమైన ఆర్థిక వృద్ధిని, ప్రపంచ ఆర్థిక కార్యకలాపాల్లో పెరుగుతున్న ప్రాధాన్యాన్ని మంత్రి గుర్తించారు. భారత్ అభివృద్ధి ప్రయాణంలో భాగస్వామిగా ఉండేందుకు న్యూజిలాండ్ చిత్తశుద్ధిని పునరుద్ఘాటించారు.

చర్చల్లో భాగస్వాములైన అధికారుల వృత్తి నైపుణ్యాన్ని, అంకితభావాన్ని మంత్రి అభినందించారు. సమతుల్యమైన, ముందుచూపు కలిగిన, ప్రయోగాత్మక ఫలితాలను ఈ ఒప్పందం ప్రతిబింబిస్తుందన్నారు. ఈ ఒప్పందాన్ని సమర్థంగా అమలు చేయడానికి, ఫలప్రదం చేయడానికి ఉభయపక్షాలు కలసి పనిచేస్తాయి.

ఇరు దేశాల నాయకత్వ దార్శనికతకు, అంకితభావానికి ధన్యవాదాలు తెలుపుతూ తన ప్రసంగాన్ని ముగించారు. పరస్పర గౌరవం, ఉమ్మడి ప్రయోజనాలు, భవిష్యత్తులో సంబంధాలను మరింత బలోపేతం చేయాలనే స్పష్టమైన లక్ష్యంపై ఆధారపడి ఉందన్నారు.

భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ, న్యూజిలాండ్ ప్రధాని రైట్ ఆనర్ క్రిస్టోఫర్ లక్సన్ మధ్య జరిగిన ద్వైపాక్షిక సమావేశం సందర్భంగా 2025 మార్చి 16న ఈ చర్చలు అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఇండో-పసిఫిక్ అంతటా వాణిజ్యాన్నీ, ఆర్థిక సహకారాన్నీ, వ్యూహాత్మక సంబంధాలను పెంపొందించడం కోసం రెండు ప్రజాస్వామ్య దేశాల మధ్య ఉన్న బలమైన ప్రజా సంబంధాలు, భాగస్వామ్యంపై ఈ ఒప్పందం ఆధారపడి ఉంది. ఓషియానియా, భారత్ మధ్య ద్వైపాక్షిక వస్తు వాణిజ్యం 2024-25లో సుమారుగా 26 బిలియన్ల అమెరికన్ డాలర్లుగా ఉంది. ఓషియానియా ప్రాంతంలో భారత్‌కు రెండో అతి పెద్ద భాగస్వామిగా న్యూజిలాండ్ ఉంది. ఈ రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం విలువ సుమారుగా 1.3 బిలియన్ అమెరికన్ డాలర్లు. భారత్-న్యూజిలాండ్ స్వేచ్ఛాయుత వాణిజ్య ఒప్పందం అమలుతో రెండు దేశాల మధ్య మెరుగైన మార్కెట్ అవకాశాలు, విస్తృత వాణిజ్య సౌలభ్యం, బలమైన ఆర్థిక సంబంధాలతో ద్వైపాక్షిక వాణిజ్యం మరింత వృద్ధి చెందుతుందని అంచనా.

అయిదు విడతలుగా జరిగిన అధికారిక చర్చలు, అనేక మధ్యంతర సమావేశాల ద్వారా కేవలం 9 నెలల వ్యవధిలోనే 2025 డిసెంబర్ 22న ఈ ఒప్పందాన్ని రెండు దేశాలూ పూర్తి చేశాయి. అభివృద్ధి చెందిన దేశంతో అత్యంత వేగంగా భారతదేశం కుదుర్చుకున్న ఒప్పందాల్లో ఒకటిగా ఇది నిలిచింది.

ఒప్పందంపై సంతకాల సందర్భంగా కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్ మాట్లాడారు. "అభివృద్ధి చెందిన దేశాలతో భారత్ భాగస్వామ్యంలో నిర్వచనాత్మక మైలురాయిని ఈ ఒప్పందం సూచిస్తుంది. మన రైతులు, మహిళలు, యువత, చేతివృత్తుల వారు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తల కోసం అంతర్జాతీయ ఆర్థిక భాగస్వామ్యాలను ఏర్పాటు చేసుకోవాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్ష్యాన్ని ఇది ప్రతిబింబిస్తుంది. గడచిన కొన్నేళ్లలో 38 అభివృద్ధి చెందిన దేశాలతో భారత్ కుదుర్చుకున్న తొమ్మిదో ఒప్పందమిది. ఎగుమతులు, వ్యవసాయ దిగుబడులు, విద్యార్థులకు ప్రయాణం, నైపుణ్యాలు, పెట్టుబడులు, సేవలను పెంపొందించడమే ఈ ఒప్పందం ప్రధాన లక్ష్యం. 20 బిలియన్ల అమెరికన్ డాలర్ల పెట్టుబడులు పెట్టాలన్న న్యూజిలాండ్ నిర్ణయం భారత దేశ వృద్ధిపై బలమైన విశ్వాసాన్ని సూచిస్తుంది. ఎంఎస్ఎంఈలను బలోపేతం చేయడం, ఆవిష్కరణలను ప్రోత్సహించడం, మహిళా నేతృత్వంలోని సంస్థలు అంతర్జాతీయ మార్కెట్లలో రాణించేలా చేయడంపై ప్రత్యేక దృష్టి సారిస్తుంది" అని వివరించారు.

భారత్ - న్యూజిలాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం రెండు దేశాల ఆర్థిక భాగస్వామ్యంలో ఒక కొత్త శకానికి నాంది పలుకుతోంది. ఈ భాగస్వామ్యం పరస్పర విశ్వాసం, సామర్థ్యాలపై ఆధారపడి ఉంది. న్యూజిలాండ్‌కు ఎగుమతులు చేయడంలో ఇప్పుడు భారత్ కు సమాన అవకాశాల వేదిక లభించింది. వ్యవసాయ ఉత్పాదకత, సేంద్రియ ఉత్పత్తులు, సేవలు, చలనశీలత, ఆయుష్, మందుల లభ్యతకు తన పరిధిని విస్తరించడం ద్వారా ఈ ఒప్పందం అవకాశాలను సమ్మిళితంగా, భవిష్యత్ ఆధారితంగా మారుస్తుంది. ఈ ఒప్పందం భారత కార్మిక ఆధారిత రంగాలకు బలమైన పోటీతత్వాన్ని అందిస్తుంది. భారత ఎగుమతిదారులకు న్యూజిలాండ్‌లోని విస్తృత ప్రాంతీయ వాణిజ్య వ్యవస్థలలో సుంకం లేని ప్రవేశం లభిస్తుంది. భారతీయ ఎగుమతిదారులు ఇండో-పసిఫిక్‌లో అధిక పరిమాణంలో, వైవిధ్యంతో కార్యకలాపాలు సాగించగలరు. నేటి అనిశ్చిత ప్రపంచంలో ఈ ఒప్పందం స్థిరత్వాన్ని కల్పిస్తుంది" అని వాణిజ్య శాఖ కార్యదర్శి శ్రీ రాజేష్ అగర్వాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో భారత్-న్యూజిలాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంతకాలు జరిగాయి. సమగ్ర, సమ్మిళిత, విశ్వసనీయ, జాతీయ ప్రయోజనాలతో ముడిపడిన కొత్త తరం వ్యూహాత్మక వాణిజ్య భాగస్వామ్యానికి ఈ ఒప్పందం ప్రాతినిధ్యం వహిస్తుంది.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలతో భాగస్వామ్యాలను ఏర్పరుచుకుంటోంది. ఇవి మన కార్మిక ఆధారిత రంగాలకు వాస్తవ మార్కెట్ అవకాశాలను, సమగ్ర ఆర్థిక భాగస్వామ్యాలను అందిస్తాయి. ఈ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం వాణిజ్యం ద్వారా ఉద్యోగాల సృష్టికి దోహదపడుతూ, యువత, మహిళలు ఎంఎస్ఎంఈలకు సాధికారత కల్పించే ఒక కొత్త దృక్పథానికి నిదర్శనంగా నిలుస్తోంది. అలాగే, వికసితభారత్ 2047 లక్ష్య సాధన దిశగా సమ్మిళిత, ఆర్థిక స్థిరత్వం దృష్టితో సజావుగా అనుసంధానమై ఉంటుంది. రెండు దేశాల్లోనూ స్థానికంగా ప్రక్రియలు, అనుమతులు పూర్తయిన తర్వాత ఈ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అమల్లోకి వస్తుంది.

ఈ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం న్యూజిలాండ్ విపణిలో భారత ఎగుమతులకు నూటికి నూరు శాతం సుంకం లేని ప్రవేశాన్ని కల్పిస్తుంది. ఇది అన్ని రకాల సుంకాలకు వర్తిస్తుంది. వస్త్రాలు, దుస్తులు, చర్మ ఉత్పత్తులు, పాదరక్షలు, రత్నాలు, ఆభరణాలు, యంత్రపరికరాలు, శుద్ధి చేసిన ఆహార పదార్థాల వంటి కార్మిక ఆధారిత రంగాల్లో పోటీతత్వాన్ని పెంపొందించడం ద్వారా సూక్ష్మ చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు, ఉపాధికి గణనీయమైన ఊతాన్నిస్తుంది.

గతంలో న్యూజిలాండ్ పింగాణీ వస్తువులు, తివాచీలు, వాహనాలు, వాహన విడిభాగాలు వంటి ముఖ్యమైన భారతీయ ఎగుమతులపై పది శాతం వరకు అత్యధిక సుంకాలు విధించేది.

న్యూజిలాండ్ ఇతర వాణిజ్య భాగస్వాములతో సమానంగా, ఒప్పందం అమల్లోకి వచ్చినప్పటి నుంచి లభించే సుంక రహిత విపణి ప్రవేశంతో భారతీయ ఉత్పత్తులు న్యూజిలాండ్‌లో పూర్తిగా పోటీనివ్వగలవు. ఈ సమాన అవకాశాలు దేశవ్యాప్త కార్మికులు, కళాకారులు, మహిళా పారిశ్రామికవేత్తలు, యువత, సూక్ష్మ చిన్న మధ్యతరహా పరిశ్రమలకు నేరుగా తోడ్పాటునందిస్తాయి.

ముఖ్యంగా, భారత్ తన తయారీ రంగం కోసం కలప, కోకింగ్ బొగ్గు, లోహ వ్యర్థాలు, తుక్కులను సుంక రహితంగా పొందుతుంది. ఇది ఉత్పత్తి వ్యయాలను తగ్గిస్తూ భారత పరిశ్రమల అంతర్జాతీయ పోటీతత్వాన్ని పెంపొందిస్తుంది.

ప్రణాళికాబద్ధమైన మార్కెట్ ప్రవేశం, సున్నిత రంగాలకు రక్షణ

భారత ద్వైపాక్షిక వాణిజ్య విలువలో 95 శాతం పరిధిలోకి వచ్చే 70.03 శాతం సుంకం శ్రేణులపై సుంకాల సడలింపులను ప్రతిపాదించింది. దేశ సున్నిత రంగాలను కాపాడుకునేందుకు, 29.97 శాతం సుంకం శ్రేణులను మినహాయింపు జాబితాలో ఉంచింది.

మినహాయింపు జాబితాలో చేర్చిన ప్రధాన ఉత్పత్తులు: పాడి ఉత్పత్తులు (పాలు, మీగడ, వే, పెరుగు, చీజ్), జంతు ఉత్పత్తులు (గొర్రె మాంసం మినహాయించి), వ్యవసాయ ఉత్పత్తులు (ఉల్లిపాయలు, శనగలు, బఠానీలు, మొక్కజొన్న, బాదం), చక్కెర, కృత్రిమ తేనె, జంతు, వృక్ష, సూక్ష్మజీవ కొవ్వులు, నూనెలు, ఆయుధాలు, మందుగుండు సామగ్రి, రత్నాలు, ఆభరణాలు, రాగి, రాగి తయారీ వస్తువులు (కాథోడ్‌లు, కార్ట్రిడ్జ్‌లు, రాడ్‌లు, బార్‌లు, కాయిల్స్), అల్యూమినియం, అల్యూమినియం తయారీ వస్తువులు (ఇంగోట్‌లు, బిల్లెట్‌లు, వైర్ బార్‌లు) వంటివి.

సుంక శ్రేణులలో 30.00 %పై తక్షణ సుంకం రద్దు అమలవుతుంది. ఇందులో కలప, ఉన్ని, గొర్రె మాంసం, ముడి చర్మం వంటివి ఉన్నాయి.

35.60% సుంకం శ్రేణులను 3, 5, 7, 10 ఏళ్ల వ్యవధిలో దశలవారీగా తొలగిస్తారు. వీటిలో పెట్రోలియం ఆయిల్, మాల్ట్ సారం, వనస్పతి నూనెలు, ఎంపిక చేసిన విద్యుత్, యాంత్రిక పరికరాలు, పెప్టోన్లు మొదలైనవి ఉన్నాయి.

4.37 శాతం ఉత్పత్తులు సుంకం తగ్గింపును పొందుతున్నాయి. వీటిలో వైన్, ఔషధాలు, పోలీమర్స్, అల్యూమినియం, ఇనుము, ఉక్కు వస్తువులు మొదలైనవి ఉన్నాయి.

మనుకా తేనె, ఆపిల్ పండ్లు, కివీ పండ్లు, పాల ఆల్బుమిన్‌లతో సహా ఆల్బుమిన్‌లు 0.06% సుంక రేటు కోటాల పరిధిలోకి వస్తాయి.

వ్యవసాయ ఉత్పాదకత భాగస్వామ్యం, రైతుల ఆదాయాలు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థల పెంపుదల.

ఈ భాగస్వామ్యం ప్రతిభా కేంద్రాల స్థాపన, ఆధునిక ప్లాంటింగ్ సామాగ్రి, రైతులకు సామర్థ్య పెంపు, ఉమ్మడి పరిశోధన, తోటల నిర్వహణ, కోత అనంతర పద్ధతులు, సరఫరా వ్యవస్థ పనితీరు, ఆహార భద్రత కోసం సాంకేతిక సహకారాన్ని కలిగి ఉంది. యాపిల్ సాగుదారుల ప్రాజెక్టులు, స్థిరమైన తేనెటీగల పెంపక పద్ధతులు ఉత్పత్తిని, నాణ్యతా ప్రమాణాలను పెంచుతాయి.

న్యూజిలాండ్ నుంచి ఎంపిక చేసిన వ్యవసాయ ఉత్పత్తులు (ఆపిల్ పండ్లు, కివీ పండ్లు, మానుకా తేనె), ఆల్బుమిన్లకు మార్కెట్ ప్రవేశాన్ని కనిష్ట దిగుమతి ధర, ఇతర భద్రతా చర్యలతో కూడిన సుంక రేటు కోటా వ్యవస్థ ద్వారా నిర్వహిస్తారు. ఇది దేశీయ రైతుల ప్రయోజనాలను కాపాడుతూ, నాణ్యమైన దిగుమతులు, వినియోగదారుల ఎంపికకు దోహదపడుతుంది. ఆపిల్, కివీ, మానుకా తేనె సుంకం రేటు కోటాలను వ్యవసాయ ఉత్పాదకత కార్యాచరణ ప్రణాళికలతో అనుసంధానించారు. సంయుక్త వ్యవసాయ ఉత్పాదకత మండలి వీటిని పర్యవేక్షిస్తుంది. ఇవి సున్నిత దేశీయ వ్యవసాయ రంగాల రక్షణ, మార్కెట్ ప్రవేశాన్ని సమతుల్యం చేస్తాయి.

మానుకా తేనె: ప్రస్తుతం అమలులో ఉన్న సుంకం 66 శాతం. న్యూజిలాండ్ నుంచి ప్రస్తుతం జరుగుతున్న దిగుమతులు 14.2 మెట్రిక్ టన్నులు (0.3 మిలియన్ అమెరికన్ డాలర్లు). ప్రపంచం నుంచి: 356.8 మెట్రిక్ టన్నులు (1.9 మిలియన్ అమెరికన్ డాలర్లు). కోటా పరిధిలోని సుంకం రేటు కోటా సంవత్సరానికి 200 మెట్రిక్ టన్నులు. ఇది కిలోకు 20 అమెరికన్ డాలర్ల కనిష్ట దిగుమతి ధరతో, 5 ఏళ్ల కాలంలో 75 శాతం సుంకం తగ్గింపును కలిగి ఉంటుంది. కోటా వెలువల కిలోకు 30 అమెరికన్ డాలర్ల కనిష్ట దిగుమతి ధర, 5 ఏళ్లలో 75 శాతం సుంకం తగ్గింపు వర్తిస్తుంది. సుంకం వివరాలు: మొదటి ఏడాది 56.1 శాతం, రెండో ఏడాది 46.2 శాతం, మూడో ఏడాది 36.3 శాతం, నాలుగో ఏడాది 26.4 శాతం, ఐదో ఏడాది ఆపై 16.5 శాతం.

ఆపిల్ పండ్లు: ప్రస్తుతం అమలులో ఉన్న సుంకం: 50%. న్యూజిలాండ్ నుంచి ప్రస్తుతం జరుగుతున్న దిగుమతులు: 31,392.6 మెట్రిక్ టన్నులు (32.4 మిలియన్ అమెరికన్ డాలర్లు). ప్రపంచం నుంచి: 519,651.8 మెట్రిక్ టన్నులు (424.6 మిలియన్ అమెరికన్ డాలర్లు). కోటా పరిధిలోని సుంకం రేటు కోటా (టీఆర్క్యూ): 32,500 మెట్రిక్ టన్నులు (మొదటి ఏడాది), ఇది ఆరో ఏడాది నాటికి 45,000 మెట్రిక్ టన్నులకు పెరుగుతుంది. ఇది 25% సుంకం, కిలోకు 1.25 అమెరికన్ డాలర్ల కనిష్ట దిగుమతి ధరతో ఉంటుంది (సీజనల్ విండో: ఏప్రిల్ 1 - ఆగస్టు 31). కోటా వెలువల: ప్రస్తుతం అమలులో ఉన్న సుంకం వర్తిస్తుంది.

కివీ పండ్లు: ప్రస్తుతం అమలులో ఉన్న సుంకం: 33%. న్యూజిలాండ్ నుంచి ప్రస్తుతం జరుగుతున్న దిగుమతులు: 5,840 మెట్రిక్ టన్నులు (16.9 మిలియన్ అమెరికన్ డాలర్లు). ప్రపంచం నుంచి: 49,167 మెట్రిక్ టన్నులు (61.4 మిలియన్ అమెరికన్ డాలర్లు). కోటా పరిధిలోని సుంకం రేటు కోటా: 6,250 మెట్రిక్ టన్నులు (మొదటి ఏడాది), ఇది ఆరో ఏడాది నాటికి 15,000 మెట్రిక్ టన్నులకు పెరుగుతుంది (0% సుంకం వద్ద). ఇది కిలోకు 1.80 అమెరికన్ డాలర్ల కనిష్ట దిగుమతి ధరతో ఉంటుంది (సీజనల్ విండో: ఏప్రిల్ 1 - అక్టోబర్ 15). కోటా వెలుపల: కిలోకు 2.50 అమెరికన్ డాలర్ల కనిష్ట దిగుమతి ధరతో 50% మార్జిన్ ఆఫ్ ప్రిఫరెన్స్ వర్తిస్తుంది.

ఆల్బుమిన్‌లు (పాల ఆల్బుమిన్‌తో సహా): ప్రస్తుతం అమలులో ఉన్న సుంకం: 22%. న్యూజిలాండ్ నుంచి ప్రస్తుతం జరుగుతున్న దిగుమతులు: 3,429.7 మెట్రిక్ టన్నులు (28.9 మిలియన్ అమెరికన్ డాలర్లు). ప్రపంచం నుంచి దిగుమతులు: 18,801.4 మెట్రిక్ టన్నులు (175.3 మిలియన్ అమెరికన్ డాలర్లు). కోటా పరిధిలోని సుంకం రేటు కోటా: 1,000 మెట్రిక్ టన్నులు (మొదటి ఏడాది), ఇది ఐదో ఏడాది నాటికి 3,000 మెట్రిక్ టన్నులకు పెరుగుతుంది (11% సుంకం వద్ద). కోటా వెలుపల: ప్రస్తుతం అమలులో ఉన్న సుంకం వర్తిస్తుంది.

న్యూజిలాండ్‌లో సుమారు 118 సేవా రంగాలలో భారతదేశానికి మార్కెట్ ప్రవేశ కట్టుబాట్లు ఉన్నాయి. వీటిలో భారతదేశానికి ఆసక్తి ఉన్న కీలక రంగాలైన కంప్యూటర్ సంబంధిత సేవలు, వృత్తిపరమైన సేవలు, ఆడియో విజువల్ సేవలు, ఇతర వ్యాపార సేవలు, టెలికమ్యూనికేషన్ సేవలు, నిర్మాణ సేవలు, పంపిణీ సేవలు, విద్యా సేవలు, పర్యావరణ సేవలు, ఆర్థిక సేవలు, పర్యాటక,ప్రయాణ సంబంధిత సేవలు మొదలైనవి ఉన్నాయి.

భారతదేశానికి ముఖ్య ఆసక్తి గల రంగాలను కలిగి ఉన్న సుమారు 139 అనుబంధ రంగాలలో అత్యంత అనుకూల దేశ (మోస్ట్-ఫేవరెడ్ నేషన్ - ఎంఎఫ్ఎన్) నిబద్ధత.

నైపుణ్య ఆధారిత ఉపాధి అవకాశాలు, ప్రపంచ అనుభవాలకు మార్గాల విస్తరణ:

ఈ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం నైపుణ్యం కలిగిన వృత్తులలోని భారతీయ నిపుణుల కోసం ఒక కొత్త 'తాత్కాలిక ఉపాధి ప్రవేశ' వీసా మార్గాన్ని ఏర్పాటు చేసింది.

# భూగర్భ జల డ్రిల్లింగ్ డేటా ప్రామాణీకరణ, జాతీయ జలభౌగోళిక ఆస్తిగా డ్రిల్లింగ్ సంస్థాగతీకరణ, డేటా సేకరణపై ప్రాంతీయ వర్క్‌షాప్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఉన్న కేంద్ర భూగర్భ జలాల బోర్డు (సీజీడబ్ల్యూబీ) దక్షిణ ప్రాంత విభాగం ఆధ్వర్యంలో "భూగర్భ జలాల డ్రిల్లింగ్ డేటా ప్రామాణీకరణ, జాతీయ జల భౌగోళిక ఆస్తిగా బోరు బావులను (డ్రిల్లింగ్) సంస్థాగతీకరించడం, డేటా సేకరణ'' అంశంపై 2026 ఏప్రిల్ 28న హైదరాబాద్‌లో ఒక రోజు ప్రాంతీయ వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నారు. భూగర్భజల అభివృద్ధి, డ్రిల్లింగ్ కార్యకలాపాలు, జల వనరుల నిర్వహణలో అనుభవమున్న వివిధ కీలక భాగస్వాములందరినీ ఒక్క వేదికపైకి చేర్చి? డ్రిల్లింగ్ డేటాను ప్రామాణీకరించాల్సిన ఆవశ్యకతపై చర్చించడం, జాతీయ ఆస్తిగా దాని దీర్ఘకాలిక విలువను గుర్తించడం ఈ వర్క్‌షాప్ లక్ష్యం.

దేశవ్యాప్తంగా తాగునీరు, సాగునీరు, పారిశ్రామిక రంగాల నీటి అవసరాలను తీర్చడంలో భూగర్భ జలాలు కీలక పాత్ర పోషిస్తాయి. వివిధ సంస్థలు చేపట్టే డ్రిల్లింగ్ కార్యకలాపాల ద్వారా భూగర్భ శిలాశాస్త్రం, జలస్తర లక్షణాలు, బావుల నిర్మాణం, దిగుబడి సామర్థ్యం, నీటి నాణ్యతపై ఎంతో విలువైన సమాచారం లభిస్తుంది. అయితే ఈ డేటాను చాలా వరకూ వివిధ విభాగాల్లో, విభిన్న విధానాల్లో నమోదు చేస్తున్నారు. శాస్త్రీయ విశ్లేషణ, ప్రణాళిక కోసం దీనిని పూర్తిగా ఉపయోగించడం లేదు. ప్రామాణికమైన డేటా నియమావళి లేకపోవడం వల్ల... డ్రిల్లింగ్ ద్వారా లభించే సమాచారాన్ని సమగ్ర భూగర్భ జల డేటాబేస్‌లతో ఏకీకృతం చేయడంలో పరిమితులు ఏర్పడుతున్నాయి. దీంతో ఆధారాల ప్రాతిపదికన నిర్ణయాలు తీసుకోవడంలో ఈ సమాచారం అంత ప్రభావవంతంగా ఉండడం లేదు.

ఈ నేపథ్యంలో భూగర్భ జలాల డ్రిల్లింగ్ డేటా సేకరణ, ప్రమాణీకరణ, రిపోర్టింగ్ ప్రక్రియల్లో ఏకరూప ప్రమాణాలను నెలకొల్పాల్సిన తక్షణ ఆవశ్యకతపై ఈ వర్క్‌షాప్ ప్రధానంగా దృష్టి సారిస్తుంది. ప్రతి బోరు బావినీ (బోర్ హోల్) దేశ జల భౌగోళిక ఆస్తిగా పరిగణించాలన్న భావననూ ఈ వర్క్‌షాప్ స్పష్టం చేస్తుంది. దీనిని ఒక శాశ్వత శాస్త్రీయ రికార్డుగా గుర్తించడం ద్వారా... దీర్ఘకాలిక భూగర్భ జల అంచనా, జలస్తర చిత్రణ, వనరుల సుస్థిర నిర్వహణకు అది ఎంతగానో ఉపయోగపడుతుంది. ఇలాంటి డేటాను సంస్థాగతీకరించడం ద్వారా... ప్రాంతీయ, జాతీయ స్థాయిల్లో ఒక కేంద్రీకృత, పరస్పరానుసంధాన భూగర్భ జల సమాచార వ్యవస్థను రూపొందించడం సులభతరమవుతుంది.

కొన్ని కీలక అంశాలపై ఈ వర్క్‌షాప్ ప్రధానంగా దృష్టి సారిస్తుంది. శిలాస్తర సంబంధిత డేటా ప్రామాణీకరణ, బావుల నిర్మాణ వివరాలు, పంపింగ్ పరీక్షల డేటా, జలస్తర ప్రమాణాలు వాటిలో ముఖ్యమైనవి. ఇవే కాకుండా బోరుబావుల భూభౌతిక సమాచారాన్ని ఏకీకృతం చేయడం, కచ్చితమైన సమాచారాన్ని సేకరించడం కోసం డిజిటల్ సాధనాల వినియోగం, డేటా ధ్రువీకరణ, నాణ్యత నియంత్రణ నియమావళి అమలుపైనా చర్చలు జరుగుతాయి. సమర్థంగా సమాచార మార్పిడిని, పరస్పర అనుసంధానాన్ని పెంపొందించేలా... ఒక జాతీయ భూగర్భ జల డ్రిల్లింగ్ డేటాబేస్ ఏర్పాటు కోసం విధాన రూపకల్పనపై కూడా వివిధ భాగస్వాముల మధ్య ఈ సదస్సులో చర్చలు నిర్వహిస్తారు.

రాష్ట్ర భూగర్భ జల విభాగాలు, జల్ జీవన్ మిషన్ ఇంజినీర్లు, ప్రజారోగ్య ఇంజినీరింగ్ విభాగం (పీహెచ్ఈడీ) అధికారులు, నీటిపారుదల శాఖ, వ్యవసాయ శాఖ ప్రతినిధులు, పొరుగు సేవల డ్రిల్లింగ్ కాంట్రాక్టర్లు/ ఏజెన్సీలు సహా విస్తృత స్థాయిలో భాగస్వాములు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. వివిధ రంగాల అవసరాల కోసం భూగర్భ జలాల డేటాను రూపొందించడంలో, నిర్వహించడంలో, వినియోగించడంలో వీరంతా కీలక పాత్ర పోషిస్తారు. అనుభవాలను పంచుకోవడానికి, సవాళ్లను పరిష్కరించేందుకు, ఏకీకృత డేటా నిర్వహణ విధానం దిశగా అందరి పనితీరునూ ఏకతాటిపైకి తెచ్చేందుకు ఒక ఉమ్మడి వేదికను ఈ వర్క్‌షాప్ అందిస్తుంది.

దేశంలో భూగర్భజల డేటా వ్యవస్థల బలోపేతం దిశగా ఈ ప్రాంతీయ వర్క్‌షాప్ కీలక ముందడుగు. అలాగే విస్తృత లక్ష్యాలైన సుస్థిర జల నిర్వహణ, జల భద్రతకు అది అనుగుణంగా ఉండేలా చూస్తుంది.

# గాంగ్‌టక్ ఆర్కిడేరియమ్ సందర్శన సందర్భంగా సిక్కిమ్ అసాధారణ జీవవైవిధ్యాన్ని ప్రశంసించిన ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:సిక్కింలోని గాంగ్‌టక్ లో ఉన్న ఆర్కిడేరియమ్‌ను ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు సందర్శించారు. అక్కడి శోభతో పాటు, సిక్కిమ్‌లో అసాధారణ జీవవైవిధ్యాన్ని కూడా ఆయన ప్రశంసించారు.

ఆర్కిడేరియమ్ సందర్శన తనను ముగ్ధుడిని చేసిందని ప్రధానమంత్రి వర్ణించారు. అంత అంకిత భావంతో చేపడుతున్న సంరక్షణ ప్రయత్నాలు ప్రకృతితో చాలా గాఢమైన అనుబంధాన్ని మనం కలిగి ఉన్నామన్న సంగతిని ఎంతో చక్కగా ప్రతిబింబిస్తున్నాయని శ్రీ మోదీ కొనియాడారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రకృతితో సద్భావన కలిగి జీవించాలనే స్ఫూర్తిని పౌరులకు అందిస్తాయని ఆయన అన్నారు.

సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఒక సందేశాన్ని ప్రధానమంత్రి శ్రీ మోదీ పొందుపరుస్తూ –"గాంగ్‌టక్ లో ఆర్కిడేరియమ్‌ను చూశాను... అక్కడి శోభకు ముగ్ధుడినయ్యాను. సిక్కిమ్‌లోని సుసంపన్న జీవవైవిధ్యం నిజంగానే అసాధారణమైంది. ఇలాంటి ప్రయత్నాలు ప్రకృతితో మనకు ఉన్న ప్రగాఢ సద్భావనకు అద్దం పడతాయి. అవి మనం కూడా సంరక్షణ పట్ల మొగ్గు చూపాలని, సమన్వయం కలిగిన జీవన విధానాన్ని అనుసరించాలనే స్ఫూర్తిని అందిస్తున్నాయి" అని పేర్కొన్నారు.

# ఉగ్రవాద స్థావరాలు తగిన శిక్షకు గురికాకుండా ఇక ఎంతమాత్రం తప్పించుకోలేవన్న భారత్ దృఢ సంకల్పాన్ని 'ఆపరేషన్ సిందూర్' నిరూపించింది

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 28:ఉగ్రవాద దుర్గాలు ఇక తగిన దండనకు గురి కాకుండా ఉండజాలవన్న భారత్ దృఢసంకల్పాన్ని 'ఆపరేషన్ సిందూర్' నిరూపించింది" అని రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఆయన 2026 ఏప్రిల్ 28న కిర్గిజ్‌స్తాన్‌లోని బిష్కెక్‌లో షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) రక్షణ మంత్రుల సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఉగ్రవాదం, వేర్పాటువాదం, అతివాద దుష్టశక్తుల్ని ఎదుర్కోవడానికి ఒక ఏకీకృత మోర్చా (యునైటెడ్ ఫ్రంటు)ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతయినా ఉందని ఆయన అన్నారు. ఇలాంటి ప్రక్రియలో సురక్షిత స్థావరాలను నేలమట్టం చేయడానికి, రాజకీయ అభ్యంతరాల్ని తోసిపుచ్చడానికి ప్రాధాన్యాన్ని ఇవ్వాలని సూచించారు. ఏదైనా దేశపు సార్వభౌమత్వంపైన దాడి చేసే ప్రభుత్వ ప్రాయోజిత ఉగ్రవాదాన్ని, సరిహద్దులకు అవతలి వైపు ప్రాపకాన్ని కలిగివున్న ఉగ్రవాదాన్ని ఉపేక్షించకూడదని, ఎందుకంటే రెండు రకాలైన ప్రమాణాలకు తావు లేదని ఆయన తేల్చిచెప్పారు.

ఉగ్రవాదులను ప్రోత్సహించే, వారికి ఆశ్రయాన్నిచ్చే, సురక్షిత స్థానాలను సమకూర్చే వర్గాలకు వ్యతిరేకంగా సముచిత చర్యలను చేపట్టడంలో ఎస్‌సీఓ వెనుకాడకూడదని రక్షణ మంత్రి స్పష్టం చేశారు. "ఉగ్రవాదాన్ని, వేర్పాటువాదాన్ని, అతివాదాన్ని ఎలాంటి మినహాయింపులకూ తావు ఇవ్వకుండా ఎదుర్కొంటేనే మనం ప్రాంతీయ భద్రతను ఒక సవాలు నుంచి శాంతి, సమృద్ధిల మూలాధార స్థితికి చేర్చగలుగుతాం" అని ఆయన అన్నారు.

ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడం ఎస్‌సీఓ మౌలిక సిద్ధాంతమని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఉగ్రవాద భూతాన్ని ఎదిరించి ఉమ్మడిగా పోరాడే క్రమంలో అలాంటి చేష్టలను, సూత్రాలను ఈ సంస్థ ఖండించిందని ఆయన గుర్తుకు తెచ్చారు. గతేడాది టియాంజిన్ ప్రకటన ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత దృఢ, సామూహిక వైఖరిని ప్రతిబింబించిందని, అది ఉగ్రవాదంతో పాటు ఉగ్రవాదాన్ని అనుసరిస్తున్న వారికి కూడా వ్యతిరేకంగా భారత్ అవలంబిస్తున్న 'జీరో–టాలరెన్స్' దృక్పథానికి నిదర్శనమని శ్రీ సింగ్ స్పష్టం చేశారు. "సామూహిక విశ్వసనీయతకు సిసలు పరీక్ష నిలకడతనంతో వ్యవహరించడమే. ఉగ్రవాదానికి జాతీయత, ఆలోచనాస్రవంతి వంటివేమీ ఉండవు. దేశాలు ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఒక బలమైన, ఉమ్మడి వైఖరిని తీసుకొని తీరాలి" అని ఆయన కరాఖండీగా చెప్పారు.

ఎస్‌సీఓ లో ప్రాంతీయ ఉగ్రవాద వ్యతిరేక వ్యవస్థ పోషిస్తున్న పాత్ర గొప్పదని రక్షణ మంత్రి స్పష్టం చేశారు. ఎస్‌సీఓకు భారత్ అధ్యక్షత వహించిన కాలంలో ఉగ్రవాదం, వేర్పాటు వాదం, అతివాదం.. వీటికి దారితీసే సమూల సంస్కరణవాదాన్ని నిరసిస్తూ దేశాధినేతలు విడుదల చేసిన సంయుక్త ప్రకటన ఈ విషయంలో ఉమ్మడి కట్టుబాటును సూచించిందని శ్రీ సింగ్ చెప్పారు.

ఇప్పుడున్న ప్రపంచ అనిశ్చిత స్థితులను పరిగణనలోకి తీసుకుంటే, ఇవాళ్టి ప్రపంచం చీలికలు వాలికలైనట్లు కనిపిస్తోందనీ, దేశాలు తమ సొంత ప్రయోజనాలకే మొగ్గు చూపుతున్న ధోరణి నానాటికీ పెచ్చు పెరుగుతోందని, ఈ స్థితిలో ఎస్‌సీఓ ఒక ప్రధాన భూమికను పోషించాల్సి ఉందని ఆయన వివరించారు.

"మనకు ఒక కొత్త ప్రపంచ వ్యవస్థ అవసరమా, లేక మరింత క్రమశిక్షణ కలిగిన ప్రపంచం అవసరమా? ఈ ప్రపంచంలో ప్రతి పౌరుడి పట్ల, ప్రతి పౌరురాలి పట్ల ఆత్మగౌరవంతో, ఆదరంతో నడుచుకొనే వ్యవస్థ మనకి కావాలి. భేదాలు వివాదాలుగా మారని, వివాదాలు వైపరీత్యాల కన్న ముందే విరుచుకు పడని వ్యవస్థంటూ ఏర్పడాలి. ప్రస్తుత అసలు సిసలు సంక్షోభం మనుగడలో లేని వ్యవస్థ కానే కాదు.. ఈసరికే రూపుదాల్చిన నియమాల ఆధారిత ప్రపంచ వ్యవస్థను నిలదీసే వైఖరి. అరాజకత్వం, పోటీ, సంఘర్షణల కన్న సహజీవనం, కలసి మెలసి మనుగడ సాగించడం, కరుణ.. ఇవే ఆధిక్యాన్ని సంపాదించుకొనే దిశగా ప్రపంచ స్థాయి ఏకాభిప్రాయాన్ని సాధించడంపై మనం దృష్టిని కేంద్రీకరించక తప్పదు" అని రక్షణ మంత్రి అన్నారు.

ప్రాంతీయ స్థాయిలో శాంతి, సుస్థిరత్వంతో పాటు ప్రపంచం అంతటా శాంతి, సుస్థిరత్వం విలసిల్లేటట్లు చూడడం ఎస్‌సీఓ బాధ్యత అని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. "పట్టపగ్గాలు లేని బలానికి బదులు చర్చలు, దౌత్య మార్గం.. వీటిని అనుసరించాల్సిన అవసరం ఉంది. ఈ యుగాన్ని హింస, యుద్ధ యుగంగా మారనివ్వ కూడదు మనం. అంత కన్న శాంతి, సమృద్ధిల యుగంగా రూపొందనివ్వాలి. ఒక కన్నును తీస్తే ఇంకో కన్నును కూడా తీసేయాలనే పద్ధతిలో చివరకు మిగిలేది గుడ్డితనమేనని మహాత్మాగాంధీ ఇచ్చిన సందేశాన్ని గుర్తుకు తెచ్చుకుందాం. ఏదైనా ఒక పనికి పూనుకొనే ముందు ఆ పని పేదల, ఆపన్నుల జీవితంలో ఏవైనా మార్పులను తీసుకురాగలుగుతుందా అని మనం గ్రహించుకోవాలని చెప్పాలనుకుంటున్నా. రక్షణకి, భద్రతకు బాధ్యులం అయిన మనకు సోదరభావాన్ని, సద్భావనను నిలబెట్టాల్సిన బాధ్యత కూడా ఉంది. శక్తికి నిజమైన పరీక్ష ఏది అంటే, దానిని పేదలపై, బలహీనులపై ప్రయోగించడం కాక తమను తాము కాపాడుకోలేని వర్గాల వారి మేలుకు ఉపయోగించడమే" అని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ వివరించారు.

శాంతికీ, సుస్థిరత్వానికీ చెప్పుకోదగిన స్థాయిలో తోడ్పడడానికి అవసరమైన బలం, సంకల్పం ఎస్‌సీఓకు ఉన్నాయని భారత్ నమ్ముతోందని రక్షణ మంత్రి అన్నారు. ప్రాచీన భారత్ తత్త్వ దర్శనం 'వసుధైవ కుటుంబకమ్' ఈ కలుపుగోలుతనానికి సూచిక అనీ, ఈ భావన జాతి, మతం తాలూకు అన్ని భేదాలను అధిగమించిందని ఆయన వివరించారు.

ఎస్‌సీఓ కర్తవ్యాల అమలుకు నిర్మాణాత్మకంగా తోడ్పాటును అందించడానికి భారత్ కట్టుబడి ఉందని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ పునరుద్ఘాటించారు. సమానత్వం, పరస్పర గౌరవం, లోతైన అవగాహన ప్రాతిపదికలుగా సభ్య దేశాల మధ్య ఒక దేశమంటే మరో దేశానికి నమ్మకం ఉండడం, ఇదివరకటి కన్న ఎక్కువ సహకారాన్ని అందించడం అవసరమనీ, ఇవే ఈ సంస్థను ఆశకీ, శాంతికీ దారిదీపంగా నిలబెడతాయనీ ఆయన అన్నారు.

ఈ సమావేశం సందర్భంగా రక్షణ మంత్రి సభ్య దేశాలతో కలసి.. భద్రత, ఉగ్రవాదం, ఈ ప్రాంతంపై ప్రభావాన్ని చూపుతున్న సమూల సంస్కరణవాదం, అది ప్రపంచ శాంతికి సృష్టిస్తున్న చిక్కులకు సంబంధించిన అంశాలపై చర్చించారు. ఎస్‌సీఓ సభ్యులు 2026కు ఉన్న సంకేతాత్మక ప్రాధాన్యాన్ని చాటిచెప్పారు. ఎస్‌సీఓ ఏర్పడి 2026కు 25 సంవత్సరాలయ్యాయి. అంతటా అనిశ్చితి, అస్థిరత్వం పెచ్చుపెరుగుతున్న కారణంగా ఎస్‌సీఓ పాత్రకు గల ప్రాధాన్యం ఇదివరకటితో పోలిస్తే ఇప్పుడు మరింత అధికంగా ఎలా మారుతున్నదీ వారు ప్రస్తావించారు.

# విశ్రాంత ఉద్యోగుల పట్ల ప్రభుత్వం తీరు దారుణం

**–ఉద్యోగులు, పెన్షనర్ల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి**

**–విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య**



నల్గొండ, ఏప్రిల్ 28:రాష్ట్రంలోని ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు అత్యంత దారుణంగా ఉందని తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం అసోసియేట్ అధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం కోదాడ పట్టణం పెన్షనర్స్ భవనంలో ఏప్రిల్ నెలలో జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల జన్మదిన వేడుకలను సామూహికంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సుదీర్ఘకాలం ప్రభుత్వానికి సేవలు అందించి విశ్రాంతి తీసుకుంటున్న వారిని ఇబ్బందులకు గురిచేయడం తగదన్నారు. గత 20 ఏళ్ల క్రితం పరిస్థితి చూస్తే ఉద్యోగి రిటైర్ కావడానికి నాలుగు రోజుల ముందే రావాల్సిన అన్ని బకాయిలు చేతికి వచ్చేవి కానీ, నేడు రిటైర్ అయ్యి ఏళ్లు గడుస్తున్నా ప్రభుత్వం నుంచి రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలు అందకపోవడం దురదృష్టకరం అని మండిపడ్డారు.

సకాలంలో రిటైర్మెంట్ బకాయిలు అందక ఆర్థిక ఇబ్బందులతో ఎంతోమంది విశ్రాంత ఉద్యోగులు మనోవేదనకు గురవుతున్నారని, ఇది వారి ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్‌లో ఉన్న బకాయిలన్నింటినీ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బొల్లు రాంబాబు, కోదాడ యూనిట్ కార్యదర్శి రఘువర ప్రసాద్, ఆర్థిక కార్యదర్శి వేనేపల్లి శ్రీనివాసరావు తమ్మన బోయిన వీరబాబు, అసోసియేట్ అధ్యక్షుడు జానయ్య, గులాం ఎస్దాని, భ్రమరాంబ, బాలేమియా, హాజీ నాయక్, భూపాల్ రెడ్డి, జగన్మోహన్ రావు పాల్గొన్నారు.

# పురోగతికి మూలకారణాలను చెప్పే సంస్కృత సుభాషితాన్ని పంచుకున్న ప్రధానమంత్రి

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 28:సంస్కృత భాషలోని ఓ సుభాషితాన్ని ప్రజలతో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు పంచుకున్నారు. ప్రయత్నం, సంయమనం, నైపుణ్యం, అప్రమత్తంగా ఉండడం, సహన గుణం, జ్ఞాపక శక్తి, ఏదైనా పనిని అన్నీ ఆలోచించిన తరువాతనే మొదలుపెట్టడం వంటివి మనిషి పురోగతికి మూల కారణాలు అవుతాయని ఆ సుభాషితం మనకు బోధిస్తుంది.

సహనంతో, అంకితభావంతో పట్టు బట్టి కృషి చేస్తే అసాధారణ విజయం అందుతుందని, ఇది దేశ సమృద్ధిలో, సామర్థ్యంలో ఓ కొత్త శక్తిని కూడా ప్రవహింపచేస్తుందని ప్రధానమంత్రి అన్నారు. సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ప్రధానమంత్రి శ్రీ మోదీ ఒక సందేశాన్ని పొందుపరుస్తూ "సంయమనంతో, అంకిత భావంతో కష్టపడినప్పుడు అది అద్భుత విజయాన్ని అందిస్తుంది. ఇది దేశ సమృద్ధికి, సామర్థ్యానికి ఒక కొత్త శక్తిని కూడా ప్రవహింపచేస్తుంది.

ప్రయత్నం, సంయమనం, నైపుణ్యం, అప్రమత్తంగా ఉండడం, ఓర్పుతో మెలగడం, జ్ఞాపక శక్తిని పెంచుకోవడం, ఏదైనా పనిని బాగా ఆలోచించి మొదలుపెడుతుండడం.. ఇవన్నీ పురోగతికి మూల కారణాలు అవుతాయి" అని పేర్కొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు ప్రతి డివిజన్‌కు రూ.10 లక్షలు

**–నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి**

నల్గొండ, ఏప్రిల్ 28: నల్లగొండ నగరాన్ని రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తామని, ప్రతి డివిజన్ మౌలిక సదుపాయల కల్పనకు రూ.10 లక్షల చొప్పున నిధులు కేటాయించడం జరిగిందని నల్లగొండ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్యశ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం నల్లగొండ కార్పొరేషన్ సమావేశంలో ఆమె మాట్లాడారు. నల్లగొండ పట్టణాన్ని స్మార్ట్ సిటీగా మార్చేందుకు ప్రణాళికలు రూపొందించి ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు చెప్పారు. వేసవి కాలం ప్రారంభమై ఎండలు ముదిరినందున ప్రజలు ఇబ్బందులు పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తాగునీరు సమస్య రాకుండా చూడాలని, ఎక్కడ ఎలాంటి సమస్య వచ్చిన వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కార్పోరేటర్లను కోరారు. విద్యుత్ అంతరాయం కలుగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

15వ డివిజన్ కార్పోరేటర్, బీఆర్ఎస్ నాయకుడు దొడ్డి రమేశ్ మాట్లాడుతూ.. చీలిన గ్రామాలు, శివారు ప్రాంతాల అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. అభివృద్ధి చెందిన డివిజన్లకు సమానంగా వీలిన గ్రామాల్లో నిధులు కేటాయించడం వల్ల అభివృద్ధిలో పోటీ పడలేవని ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. 24వ కార్పొరేటర్ గోవగాని స్వాతీరాజశేఖర్ మాట్లాడుతూ.. మాస్టర్ ప్లాన్‌ను ఇష్టానుసారంగా చేయడంతో ప్రజలు నివాసం ఉండే ప్రాంతాల్లో కూడా పబ్లిక్, సెమి పబ్లిక్ జోన్లుగా కేటాయించడం వల్ల వారు వల్ల చాలా మంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా 485, 488 సర్వే నంబర్లను వాటి నుండి తొలగించాలన్నారు.

ఈ సమావేశంలో కమిషనర్ బచ్చలకూరి శరత్ చంద్ర, డిప్యూటీ మేయర్ అష్రఫ్ అలీ, కార్పోరేటర్లు మారగోని భవానీ గణేష్, కుందురు దీపికా ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, పెరిక యాదయ్య, పేర్ల మల్లేశ్వరి ఆశోక్, రత్నపురం తారకమ్మ శ్రీనివాస్, బణావత్ దీప్లానాయక్, మహ్మద్ ఇబ్రహీం, మారగోని నవీన్ గౌడ్, ఇటికాల మంగమ్మ శ్రీనివాస్, రామగిరి అఖిల్, దానరి సాయికుమార్, రఫియోద్దీన్, అల్లి సుభాష్ చంద్రబోస్, పిల్లి కృష్ణంరాజు, అలకుంట్ల ఝాన్సీ నాగరత్నంరాజు, అధికారులు పాల్గొన్నారు.

# తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న ఉపరాష్ట్రపతి సీ.పీ రాధాకృష్ణన్



తిరుపతి, ఏప్రిల్ 28:భారత ఉపరాష్ట్రపతి సీ.పీ రాధాకృష్ణన్ తిరుమలలో శ్రీవారిని మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ మహాద్వారం వద్ద అర్చకులు, అధికారులు ఉపరాష్ట్రపతికి ఘన స్వాగతం పలికారు .

స్వామివారిని దర్శించుకున్న అనంతరం రంగనాయకుల మండపంలో రాధాకృష్ణన్‌కు పండితులు వేదాశీర్వచనం ,శ్రీవారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి రాంనారాయణరెడ్డి ,టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో రవిచంద్ర, అదనపు ఈవో చౌదరి తదితరులున్నారు.

టీటీడీకి రూ.20 లక్షలు విరాళం

తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు కుమార్తె ఆముక్త , కుమారుడు అవనీష్ టీటీడీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు చెరో రూ.10 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు దాతలు తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

# ఇంధన కొరతపై జాతీయ మానవహక్కుల కమిషన్‌కు ఫిర్యాదు.. కేసు నమోదు

హైదరాబాద్, ఏప్రిల్ 28:తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడుతో పాటు కొన్ని ప్రాంతాల్లో ఇంధన కొరతపై జాతీయ మానవహక్కుల కమిషన్‌లో కేసు నమోదైంది. ఈ మేరకు తమిళనాడు తెలుగు యువశక్తి వ్యవస్థాపక అధ్యక్షులు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి ఎన్‌హెచ్ఆర్‌సీకి ఫిర్యాదు చేశారు.

పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ కొరత, ప్రజల ఇబ్బందులు, వినియోగదారుల హక్కుల ఉల్లంఘన, ప్రజా ప్రయోజనాల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరినట్లు ఆయన వెల్లడించారు. పెట్రోల్ బంకుల వద్ద నో స్టాక్ బోర్డులతో రవాణా అంతరాయం, ప్రజల్లో భయాందోళనలు, అత్యవసర సేవలపై ప్రభావం పడుతుందని ఆయన పేర్కొన్నారు.

పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ అనేవి విలాస వస్తువులు కాదని, ప్రజల దైనందిన జీవనం, జీవనోపాధి, వ్యవసాయం, వైద్య సేవలు, ఆహార సరఫరా వ్యవస్థలకు మూలాధారమని తెలిపారు. అంబులెన్సులు , అత్యవసర వైద్య సేవలకు,ప్రజా రవాణాకు,వ్యవసాయం , ఆహార సరఫరా వ్యవస్థలకు, గృహ వంట అవసరాలకు, ఉద్యోగాలు, చిన్న వ్యాపారాలు, జీవనోపాధికి , పరిశ్రమలు సేవా రంగానికి అత్యంత ప్రధానమని పేర్కొన్నారు.

తెలంగాణ, ఏపీ , తమిళనాడు ముఖ్యమంత్రులు ఇంధన కొరత నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. నిల్వల పారదర్శకత, జిల్లా వారీగా అందుబాటులో ఉన్న పెట్రోల్, డీజిల్, నిల్వల వివరాలను ప్రజలకు వెల్లడించాలని, ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని సూచించారు. అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్, సరఫరా మళ్లింపు, తప్పుడు కొరత ప్రకటనలపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించి అంతరాయం లేకుండా సరఫరా జరిగేలా చూడాలని కోరారు.

# కల్యాణ లక్ష్మి చెక్కులతో పాటు 'తులం బంగారం' ఇవ్వాలి : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి




హైదరాబాద్, ఏప్రిల్ 28:ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కల్యాణ లక్ష్మి–షాదీముబారక్ చెక్కులతో పాటు తులం బంగారం కూడా పేద ప్రజలకు ఇవ్వాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం కాప్రా తహశీల్ కార్యాలయంలో జరిగిన కల్యాణ లక్ష్మి–షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేసి 80 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెక్కుల పంపిణీ పారదర్శకంగా జరుగాలని, సీఎం రేవంత్‌రెడ్డి చెప్పిన విధంగా రూ.లక్షా నూట పదహారుతో పాటు తులం బంగారం ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో కాప్రా తహశీల్దార్ బైరెడ్డి రాజేష్, డీటీ ప్రవీణ్, మాజీ కార్పొరేటర్ కొత్తరామారావు, ఏఎస్‌రావునగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు కాసం మహిపాల్‌రెడ్డి, మహేష్, రహీం, పాల్గొన్నారు.

# సంఘ సంస్కర్త బంకుపల్లె మల్లయ్యశాస్త్రి

బంకుపల్లె మల్లయ్యశాస్త్రి ప్రముఖ పండితుడు. . రచయిత. ప్రధానంగా సంఘసంస్కర్త. సాంప్రదాయ కుటుంబంలో జన్మించిన మల్లయ్యశాస్త్రి హైందవ సాంప్రదాయంలో ఉన్న మూఢాచారాలను పూర్తిగా వ్యతిరేకించాడు. స్త్రీ పునర్వివాహము శాస్త్రీయమని అనేక సభలలో వాదించి నిరూపించాడు. స్త్రీ విద్య ఆవశ్యకత గురించి పలు ఉపన్యాసాలు చేశాడు. తన ద్వితీయభార్యకు విద్య నేర్పించి మూడు ప్రబంధాలు, భారత భాగవత పురాణాలను నేర్పించాడు. ఆయన నేర్పిన విద్య, అందించిన ప్రోత్సాహం కారణంగా ఆమె సంగ్రహ రామాయణము, మరికొన్ని గ్రంథాలను రచించ గలిగింది. రజస్వలానంతర పురుష సంయోగార్హ కాలమే స్త్రీలకు వివాహకాలం అన్న సిద్ధాంతాన్ని ప్రకటించాడు. స్త్రీ పునర్వివాహము పూర్వాచారము కాకపోయినప్పటికి శాస్త్రీయము కాబట్టి ఆచరణీయమని వాదించాడు. సతీ శాసనము వచ్చిన తర్వాత పునర్వివాహము అవశ్యకత కలిగినదని వాదించి పత్రికలలో చర్చ కొనసాగించాడు. శారదా చట్టం ప్రతిపాదించిన కాలంలో ఆ చట్టానికి అనుకూలంగా మద్రాసు మొదలైన పలు ప్రాంతాలలో పలు సభలలో చర్చలు చేసి పండితులతో రజస్వలానంతర వివాహమే శాస్త్రీయమని అంగీకరింప చేశాడు. మల్లయ్య శాస్త్రి కుమార్తె కృష్ణవేణమ్మను శతావధాని వేదుల సత్యనారాయణశాస్త్రికి ఇచ్చి పునర్వివాహం చేశాడు.

తన రెండవ భార్యవలన కలిగిన ప్రథమ కుమారుని జనన సమయంలో వారి ఆచారం ప్రకారం నల్లమేకను శక్తికి బలి ఇవ్వవలసి ఉండగా, ఆ ఆచారాన్ని విసర్జించాడు. శాఖాంతర వివాహం చేసి ఆకాలంలో ఆదర్శంగా నిలిచాడు. అస్పృశ్యత వ్యతిరేకంగా ఆంధ్రపత్రిక, త్రిలింగ పత్రికలలో వ్యాసాలు రాశాడు. మద్రాసు, నెల్లూరు, గుంటూరు, గోదావరి, కృష్ణ, విశాఖపట్నం, గంజాం మండలాలలో తిరిగి అస్పృస్యతా ప్రచారం చేశాడు. శూద్రులను తన ఇంటికి పిలిచి వారితో పాటు భోజనము చేసేవాడు. అప్పారావు అనే ఒక బ్రాహ్మణేతరుడిని తన ఇంటిలోనే ఉంచుకుని తన కుమారులతో పాటుగా చదువు సంధ్యలు చెప్పాడు.



ఆయన ఆంధ్ర పత్రిక, భారతి పత్రికల ద్వారా ధర్మశాస్త్రములను పరిశీలించి అందలి విషయాలను సప్రమాణకంగా ప్రకటించేవాడు.

మల్లయ్యశాస్త్రి 1876వ సంవత్సరం ఏప్రిల్ 29వ తేదీ ధాత నామ సంవత్సరం వైశాఖ శుద్ధ పంచమి నాడు పునర్వసు నక్షత్రము, తులాలగ్నములో గంజాం జిల్లా సింగుపురం గ్రామంలో తన మాతామహుని ఇంటిలో జన్మించాడు. స్వగ్రామం శ్రీకాకుళం జిల్లా, నరసన్నపేట మండలానికి చెందిన ఉర్లాం గ్రామం. ఆయన తల్లిదండ్రులు సూరమ్మ, గంగన్న. ఆయనది కృష్ణ యజుశ్శాఖ, ఆపస్తంబ సూత్రుడు, భారద్వాజ గోత్రుడు.

మల్లయ్యశాస్త్రి తన ఐదవ యేట తన తండ్రి వద్ద వేదాధ్యయనము ప్రారంభించాడు. తరువాత ఉర్లాం జమిందారు కందుకూరి బసవరాజు ఆస్థాన పండితుడైన భళ్ళమూడి లక్ష్మణ శాస్త్రి వద్ద సంస్కృతము నేర్చుకున్నాడు. తన పదహారవ యేడు వచ్చే సరికి పంచ. కావ్యాలు పూర్తిగా చదివాడు. తరువాత పర్లాకిమిడి రాజా వారి సంస్కృత కళాశాలలో చేరి అక్కడ భళ్లమూడి వెంకటశాస్త్రి వద్ద శృంగార నైషధము, అభిజ్ఞాన శాకుంతలము చదివాడు. తరువాత పరవస్తు రంగాచార్యుల వద్ద సిద్ధాంత కౌముది పూర్తి చేశాడు. కూరెళ్ల సూర్యనారాయణశాస్త్రి వద్ద తర్కశాస్త్రము చదువు కున్నాడు. పోకల సింహాచలం వద్ద సంగీతము నేర్చుకున్నాడు. బంకుపల్లి కామశాస్త్రి వద్ద మంత్ర శాస్త్రాన్ని అభ్యసించాడు. భళ్లమూడి దక్షిణామూర్తి శాస్త్రి వద్ద పంచదశ ప్రకరణములు, గీతాభాష్యము చదువు కున్నాడు. శ్రీకూర్మం సంస్కృత పాఠశాల పండితుడైన నౌడూరి వెంకటశాస్త్రి వద్ద మనోరమ, శబ్దరత్నములు, పారిభాషేందు శేఖరము చదివాడు. గిడుగు రామమూర్తి పంతులు వద్ద ఇంగ్లీషు చదివాడు. మంత్రశాస్త్ర విద్యలో తన సహాధ్యాయి అయిన గంటి సూర్యనారాయణ శాస్త్రి వద్ద వేదాంత, మీమాంస శాస్త్రాలను నేర్చుకున్నాడు. నీలమణి పాణిగ్రాహి వద్ద సూర్యసిద్ధాంత దర్పణాలను చదివి దృక్సిద్ధ పంచాంగాలను ఐదారు సంవత్సరాలు వెలువరించాడు.

మల్లయ్యశాస్త్రి తన 21వ యేట శ్రీకాకుళం హైస్కూలులో తెలుగు పండిత పదవికి 18మంది పండితులతో పోటీపడి ప్రథముడిగా నెగ్గి ఆ ఉద్యోగాన్ని సంపాదించు కున్నాడు. అక్కడ రెండు సంవత్సరాలు పనిచేశాడు.

తర్వాత కొంతకాలం లుకలాం గ్రామంలో కన్నేపల్లి రామావధాని కుమారులకు సంస్కృతం బోధించాడు. ఆ తర్వాత పర్లాకిమిడి రాజా వారి ఇంగ్లీషు కళాశాలలో తెలుగు పండిత పదవిని చేపట్టాడు.

బరంపురం సిటీ కాలేజీలో కూడా సంస్కృతాంధ్ర పండితుడిగా కొంతకాలం పనిచేశాడు. 1912లో కలకత్తా సంస్కృత విద్యాపీఠంలో పరీక్ష ఉత్తీర్ణుడై కావ్యతీర్థ బిరుదాన్ని పొందాడు. సంస్కృతంలో సీతా కళ్యాణము, జానకీ వహ్ని ప్రవేశము అనే పురాణ హరికథలుగా వ్రాసినందుకు సంస్థానం రాజు "పురాణ వాచస్పతి" అనే బిరుదును ప్రదానం చేశాడు. ఆంధ్ర విద్యారణ్య, విద్యారత్న బిరుదులు పొందాడు. ఆయన కాశీయాత్రను ముగించుకుని తిరుగు ప్రయాణంలో ఖరగ్‌పూర్ వద్ద 1947, సెప్టెంబరు 26న తనువు చాలించాడు.



**–రామ కిష్టయ్య సంగన భట్ల,**
9440595494

# హిందువుల ఐక్యత జాతీయ సమైక్యతకు పునాది

## ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్ ప్రచార ప్రముక్ తరిగొప్పుల శంకరయ్య జీ





కరీంనగర్, ఏప్రిల్ 28:(నేటినిజం ప్రతినిధి) శ్రీ అభయాంజనేయ స్వామి సహిత జిటేశ్వర కాశి విశ్వనాథ హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో రేణుకుంట ఉప మండల కేంద్రంలో ఘనంగా హిందూ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్ ప్రచార ప్రముక్ తరిగొప్పుల శంకరయ్య జీమాట్లాడుతూ, హిందువుల ఐక్యత జాతీయ సమైక్యతకు, దేశ రక్షణకు పునాదిలాంటిదన్నారు. సనాతన ధర్మ పరిరక్షణకు హిందూ ఐక్యత అత్యంత అవసరమని, కుల ,ప్రాంతీయ విభేదాలను పక్కనపెట్టి హిందువులందరూ ఒకే కుటుంబంగా భావించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపనకు వంద సంవత్సరాలు పూర్తయ్యాయని, ఈ కాలంలో సంఘం దేశహితం, మాతృభూమి సేవ, హిందూ సంస్కృతి పరిరక్షణ కోసం నిరంతరం పనిచేసిందన్నారు. వందేళ్ల ఉత్సవాల భాగంగా 'పంచ పరివర్తన్' దిశగా సమాజంలో మార్పు తీసుకురావడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. సామాజిక సమరసత, సంస్కృతి–సాంప్రదాయాల పరిరక్షణ, పర్యావరణ సంరక్షణ, కుటుంబ ప్రబోధన్, పౌర నియమావళి వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా సంఘం కృషి చేస్తోందన్నారు. ఈ సందర్భంగా మహిళా వక్త శ్రీమతి లెక్కల రమాదేవి , విష్ణు సేవనంద స్వామిజీ మాట్లాడుతూ, సనాతన ధర్మం, సంస్కృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. దేశభక్తి, జాతీయ భావం పెంపొందించుకోవాలని, విదేశీ ప్రభావాలను ఎదుర్కొనేందుకు సమాజంలో హిందూ ఐక్యత అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి అధ్యక్షులు దేవా రాజు , సమితి బాధ్యులు, వివిధ గ్రామాల సర్పంచ్ ఉప సర్పంచ్ ,వివిధ పార్టీ నాయకులు ప్రజాప్ర తినిధలు మరియు భక్తులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్మిక సమస్యలపై కనికరం లేని ఐటీసీ యాజమాన్యం

ఖమ్మం, ఏప్రిల్ 28:కార్మిక సమస్యలపై ఐటీసీ యాజమాన్యానికి పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చినా కనికరం లేదని కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి, కో–కన్వీనర్లు సానికొమ్ము రామ చంద్రారెడ్డి, ఎండీ. యాకూబ్ పాషా, బల్లెం నాగయ్య మండిపడ్డారు. మంగళవారం 34వ రోజుకు రిలే నిరాహార దీక్షలు చేరుకోవడంతో దీక్షలకు బీఆర్టీ యూ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కుందారం పెద్దిరెడ్డి, ఐఎన్టీయూసీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఉర్లుగొండ వీరన్న కార్మికులకు మద్దతు పలికారు. ఈ సందర్భంగా జేఏసీ బాధ్యులు మాట్లాడుతూ కార్మికులు తమ సమస్యలపై ఎండను సైతం లెక్క చేయకుండా నెలరోజులకు పైగా దీక్షలు చేస్తున్నా నిమ్మకు నీరెత్తినట్లు యాజమాన్యం వ్యవహరిస్తుందన్నారు. కార్మిక సమస్యలపై జేఏసీ పలుమార్లు వినతిపత్రాలు అందజేసినా పట్టించుకోకుండా కాలయాపన చేస్తుందని, మున్ముందు కార్మికుల ఆగ్రహానికి యాజమాన్యం గురికాక తప్పదని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో పోరాటం ఉధృతం కానుందని హెచ్చరించారు. దీక్షలో జేఏసీ నాయకులు చుక్కపల్లి బాలాజీ, సూరిశెట్టి జగదీష్, కందాల వెంకటరెడ్డి, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

# అమరావతి నుంచి హైదరాబాద్‌కు 70 నిమిషాల్లో బుల్లెట్ ట్రైన్ : కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్



అమరావతి, ఏప్రిల్ 28: బుల్లెట్ రైళ్ల ద్వారా దక్షిణాది ముఖ చిత్రం మారబోతుందని కేంద్ర అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. విశాఖ జిల్లా తర్లువాడలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

బుల్లెట్ ట్రైన్ ద్వారా అమరావతి, హైదరాబాద్ , చెన్నై, బెంగళూరు మధ్య కనెక్టివిటీ పెరగబోతుందని వివరించారు. అమరావతి నుంచి హైదరాబాద్‌కు కేవలం 70 నిమిషాల్లో చేరుకోవచ్చని వెల్లడించారు. దక్షిణాది పట్ల వివక్ష ఉందని విపక్షాలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని తెలిపారు.

రైల్వేలు, హైవేలు, విద్యుత్, పోర్టులు అన్ని రంగాల్లో దక్షిణాదికి భారీ పెట్టుబడులు వస్తున్నాయని మంత్రి అన్నారు. గతంలో ఉమ్మడి ఏపీలో కేవలం రూ.8 వందల కోట్లు మాత్రమే రైల్వే నిధులు వచ్చేవని, ప్రస్తుతం ఒక్క ఏపీకే రూ.10 వేల కోట్లకు పైగా నిధులు వస్తున్నాయని వివరించారు. జూన్ 1న దక్షిణా కోస్తా రైల్వేజోన్ ప్రారంభమవుతుందని వెల్లడించారు.

# ప్రభుత్వ ప్రయోజనాలు అందరికీ అందాలి : అదనపు కలెక్టర్ చంద్రయ్య



అమరావతి, ఏప్రిల్ 28: పీఎం అజయ్ ప్రాజెక్టు ప్రయోజనాలు అందరికీ అందేలా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ పీ చంద్రయ్య అధికారులకు సూచించారు. పీఎం అజయ్ కి ఎంపికైన మండలంలోని చౌటపల్లి గ్రామపంచాయతీని మంగళవారం బెల్లంపల్లి డివిజనల్ పంచాయతీ అధికారి కె సతీష్ కుమార్ తో కలిసి సందర్శించారు.

గ్రామంలో చేపడుతున్న పనుల వివరాలను అడిగి తెలుసుకుని పనులు సక్రమంగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ ప్రాజెక్టు పనుల ప్రయోజనాలను ప్రజాప్రతినిధులకు, పంచాయతీ కార్యదర్శులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం పారిశుధ్య కార్యక్రమాలు, డ్రైన్స్ పరిశీలించారు.

వేసవిలో నీటి సరఫరాలో ఎలంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. నర్సరీ, వైకుంఠ ధామం, సిగ్రిగేషన్ షెడ్లను పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. ఇక్కడ ఎంపీడీవో పీ శ్రీనివాస్; ఎంపీవో అనిల్ కుమార్, సర్పంచ్ ముదాం సునీత, కార్యదర్శి వసంత, సిబ్బంది ఉన్నారు.

# కు.ని. ఆపరేషన్లలో బూర్గంపహాడ్ సీహెచ్‌సీ రికార్డు



ఖమ్మం, ఏప్రిల్ 28:బూర్గం పహాడ్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్సీ) కుటుంబ నియంత్రణ ఆపరేషన్లలో సెంచరీతో రికార్డు సాధించింది. గత ఏడాది కాలంలో వంద కుటుంబ నియంత్రణ (ట్యూబెక్టమీ) శస్త్ర చికిత్సలు నిర్వహించి ఆస్పత్రి అరుదైన రికార్డు సాధించింది. 14 నుండి 15 ఏళ్లుగా ఆపరేషన్ థియేటర్ లేకపోవడంతో ఆస్పత్రి ప్రాథమిక వైద్య సేవలకే పరిమితమైంది. అప్పటి కలెక్టర్ జితేష్ వి పాటిల్ నిధులు మంజూరు చేయడంతో పాత ఆపరేషన్ థియేటర్‌ను పునరుద్ధరించి అవసరమైన పరికరాలు, శస్త్ర చికిత్స సామగ్రి సమకూర్చి తిరిగి ప్రారంభించారు. ఎమ్మెల్యే సూచన మేరకు డీసీహెచ్ఎస్ రవిబాబు ప్రత్యేక చొరవతో స్పెషాలిటీ సేవల్లో భాగంగా గైనకాలజిస్ట్‌ను నియమించారు. ఆపరేషన్ థియేటర్ ప్రారంభమైన ఏడాది వ్యవధిలో వంద కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తిచేసి బూర్గంపహాడ్ సీహెచ్‌సీ అరుదైన రికార్డు సాధించింది.

సీహెచ్‌సీ సూపరింటెండెంట్, శిశు వైద్య నిపుణులు ముక్కంటేశ్వరరావు ప్రత్యేక చొరవతో గైనకాలజిస్ట్ అనూష లక్ష్మి ఆధ్వర్యంలో ఈ ఆపరేషన్లను విజయవంతంగా నిర్వహించి సేవలను మరింత విస్తృతం చేశారు. ఈ ఆస్పత్రిలో త్వరలో స్కానింగ్ సేవలు సైతం అందుబాటులోకి తీసుకురానున్నట్లు డీసీహెచ్ఎస్ తెలిపారు. ఆపరేషన్ థియేటర్ ఇన్‌చార్జి నర్సింగ్ అధికారిణి పద్మ, జ్యోతి, కరుణశ్రీ, అనురాధ, రాజకుమారి, అనూష, నీలమ్మ, కవిత రోగులకు 24 గంటల పాటు వైద్య సేవలు అందిస్తూ విశ్వాసాన్ని పెంపొందిస్తున్నారు. 100 కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు విజయవంతంగా పూర్తిచేసి రికార్డు సాధించడం పట్ల డీసీహెచ్ఎస్ రవిబాబు, ఆస్పత్రి సూపరింటెండెంట్ ముక్కంటేశ్వరరావు, గైనకాలజిస్ట్ అనూష లక్ష్మి, వైద్య సిబ్బంది పనితీరును ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.

# పట్టాలు దాటుతుండగారైలు ఢీకొని మహిళ మృతి

హైదరాబాద్, ఏప్రిల్ 28: పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని మహిళ మృతి చెందింది. కాచిగూడ రైల్వే హెడ్‌కానిస్టేబుల్ సమ్మయ్య వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వృద్ధురాలు(70)మంగళవారం మలక్‌పేట–డబీర్‌పుర రైల్వేస్టేషన్‌ల మధ్య పట్టాలు దాటుతుండగా కర్ణాటక సంపర్క్‌క్రాంతి ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొనడంతో ఆ వృద్ధురాలు అక్కడికక్కడే మృతి చెందింది.

సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. వృద్ధురాలి ఒంటిపై ఆకుపచ్చ చీర, వంకాయ రంగు జాకెట్ ధరించి, ఎత్తు 5.2 ఉన్నట్లు తెలిపారు. వివరాలకు 8712658584లో సంప్రదించాలని కోరారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే కానిస్టేబుల్ తెలిపారు.

# భారత్–న్యూజిలాండ్ FTA ఆర్థిక భాగస్వామ్యం మరియు పెట్టుబడులను పెంపొందిస్తుంది: డా. ఎస్. జైశంకం




హైదరాబాద్, ఏప్రిల్ 28: విదేశాంగ మంత్రి సుబ్రహ్మణ్యం జైశంకర్, భారత్?న్యూజిలాండ్ ఉచిత వాణిజ్య ఒప్పందం (ఈఇం)ను ద్వైపాక్షిక సంబంధాల్లో ఒక "చారిత్రాత్మక మైలురాయి"గా పేర్కొన్నారు. ఇది రెండు దేశాల మధ్య ఆర్థిక సహకారం, వ్యూహాత్మక నమ్మకం మరియు భవిష్యత్ భాగస్వామ్యంలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుడుతుందని ఆయన అన్నారు. ఏళ్ల తరబడి చర్చల అనంతరం, భారత్ మరియు న్యూజిలాండ్ చివరకు ఏప్రిల్ 27న ఈ ఈఇంను పూర్తి చేశాయి. ఈ ఒప్పందం ప్రకారం, భారత్ నుంచి న్యూజిలాండ్‌కు వెళ్లే ఎగుమతులలో 100%కు సుంకరహిత ప్రవేశం లభిస్తుంది. అదే సమయంలో, న్యూజిలాండ్ నుంచి భారత్‌కు వచ్చే 95% వస్తువులపై సుంకాలు పూర్తిగా తొలగించబడతాయి లేదా గణనీయంగా తగ్గించబడతాయి. ఈ ఒప్పందంపై వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ మరియు న్యూజిలాండ్ వాణిజ్య మంత్రి టాడ్ మెక్లే సమక్షంలో సంతకాలు జరిగాయి. ఈ ఒప్పందం అనంతరం, జైశంకర్ సామాజిక మాధ్యమ వేదిక చీలో ఇలా పేర్కొన్నారు: "ఈరోజు భారత్–న్యూజిలాండ్ ఉచిత వాణిజ్య ఒప్పందంపై సంతకం చేయడం మా సంబంధాలకు ఒక కీలక మైలురాయి. ఈ FTA బలమైన ఆర్థిక భాగస్వామ్యాలను ఏర్పరుస్తుంది, పెట్టుబడులను పెంచుతుంది మరియు మా ఎగుమతిదారులకు మార్కెట్ ప్రాప్యతను మెరుగు పరస్తుంది. అలాగే ఆవిష్కర్తలు, వ్యాపారవేత్తలు, రైతులు, మహిళలు మరియు యువతకు కొత్త అవకాశాలను తెరుస్తుంది."తన పోస్టులో, ఈ ఒప్పందం భారత దేశానికి కలిగే ముఖ్యమైన లాభాలను కూడా ఆయన ప్రస్తావించారు. ఈ ఒప్పందం ప్రకారం, న్యూజి లాండ్ వచ్చే 15 సంవత్సరాల్లో భారత్‌లో 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టనుంది. అదనంగా, న్యూజి లాండ్ మార్కెట్లో సుంకరహిత ప్రవేశం కారణంగా భారత ఎగు మతులు గణనీయంగా పెరుగుతాయి,

# బాల్య వివాహాలతో జీవితాలు ఛిద్రం : బాలల సంక్షేమ అధికారి అంబేద్కర్




ఖమ్మం, ఏప్రిల్ 28: బాల్యంలో ఆడపిల్లలకు చేసే వివాహాలు వారి జీవితాలను చిదిమే స్తాయని, తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్న వయస్సులో వివాహాలు చేయడం మానుకోవాలని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు అంబేద్కర్ అన్నారు. మంగళవారం బూర్గంపహాడ్ మండల కేంద్రంలో ప్రజాపాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా బాల్య వివాహాల నివారణపై విద్యార్థినులకు సర్పంచ్ మందా నాగరాజు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకాధికారి రవీంద్రతాగూర్, ఎంపీడీఓ జమలా రెడ్డి, ఐసీడీఎస్ సీడీపీఓ రేవతిలతో కలిసి మాట్లాడుతూ ఆడపిల్లలు యుక్త వయస్సుకు రాకుండానే చిన్నతనంలో బాల్య వివాహాలు చేయడం వల్ల అనారోగ్య సమస్యలు ఎదురుకావడంతో పాటు కుటుంబ పరంగా ఎన్నో సమస్యలు ఎదురవుతాయన్నారు. ఇప్పటి విద్యార్థులే బాల్య వివాహాల పట్ల కలిగే అనర్థాలను, ఎదురయ్యే సమస్యలను తల్లిదండ్రులకు వివరించాలని, తల్లిదండ్రులు కూడా పిల్లలకు చిన్నతనంలో వివాహాలు చేయకుండా నివారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ యదుసింహరాజు, ఉప సర్పంచ్ గుండె వెంకన్న, డీఆర్డీఏ అధికారి నీలేష్, భజన సతీష్, పంచాయతీ, ఐసీడీఎస్, చైల్డ్ వెల్ఫేర్ సిబ్బంది పాల్గొన్నారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: **BAISA DEVADAS.**